www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల : 5.00



దేశవాళీలో ఆడాల్సిందే.. : బీసీసీఐ 8 లో..

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి :2 | సంచిక : 33 | బుధవారం | 17 జులై 2024

## పాస్‌బుక్ ఆధారంగానే ₹2లక్షల రుణమాఫీ



### ఈ నెల 18న లక్ష లోపు రుణాలకు ముందుగా చెల్లింపు

### కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ వెల్లడి

పంట రుణాల మాఫీ విషయంలో రేషన్‌కార్డు నిబంధనపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. పాస్‌బుక్ ఆధారంగానే రూ.2లక్షల రుణమాఫీ ఉంటుందని వెల్లడించారు. కుటుంబాన్ని గుర్తించేందుకే రేషన్‌కార్డు నిబంధన పెట్టినట్లు చెప్పారు. ఈ నెల 18న రూ.లక్ష లోపు రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. ఎల్లుండి సాయంత్రంలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు. రుణమాఫీ సంబురాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కలెక్టర్ల సమావేశంలో రుణమాఫీ మార్గదర్శకాలపై సీఎం వివరించారు. రాష్ట్రంలో పంట రుణాల మాఫీకి ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. పథకం అమలు విధి విధానాలను వివరిస్తూ సోమవారం జీవో ఆర్టీ నంబరు 567 ఉత్తర్వులు జారీ చేసింది.



హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:

ఒక రైతు కుటుంబానికి గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేయనుంది. రైతు కుటుంబం గుర్తింపునకు తెల్లరేషన్ కార్డు(ఆహారభద్రత కార్డు)ను ప్రామాణికంగా తీసుకోనున్నట్లు ప్రకటించింది. అన్ని షెడ్యూల్డు, వాణిజ్య, ప్రాంతీయ గ్రావిరీణ, జిల్లా సహకార బ్యాంకుల నుంచి 2018 డిసెంబరు 12 నుంచి మంజూరైన, రెన్యువల్కైన రుణాలకు, 2023 డిసెంబరు 9 వరకు బకాయి ఉన్న పంట రుణాలకు, స్వల్పకాలిక రుణాలకు ఇది వర్తిస్తుందని... రుణాల అసలు, దానికి వర్తించే వడ్డీని కలిపి రూ.2 లక్షలు మాఫీ అవుతాయని ప్రభుత్వం తెలిపింది. అయితే తెల్లరేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నట్టు ప్రకటించటంతో విపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో రేషన్ కార్డు నిబంధనపై సీఎం స్పష్టత ఇచ్చారు. రూ.2లక్షల రుణమాఫీకి సంబంధించి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది.. కొన్ని వివరణాత్మక అంశాలతో రుణమాఫీ చేయనున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం వెల్లడించింది.. దీనికి సంబంధించిన విధివిధానాలను రూపొందించి.. నోడల్ అధికారి నేతృత్వంలో రూ.2లక్షల రుణమాఫీ అర్హులను ఎంపిక చేయనున్నట్లు వెల్లడిరచింది. రేషన్ కార్డు

మిగతా 2 లో

## రేషన్ కార్డు లేకున్నా ఆరోగ్యశ్రీ

- అందరికీ వర్తించేలా సవరణలు
- డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయండి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు

ఖైరతా బా ద్, ప్రజానావ:

తెలంగాణలో అవసరం ఉన్న అందరికీ ఆరోగ్య శ్రీసేవలు అందేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేవలం రేషన్ కార్డు ఉన్న వాళ్లకే ఆరోగ్యశ్రీ సేవలు అందించొద్దని అందరికీ సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. ఆరోగ్య శాఖపై సవిరీక్షలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తెలంగాణలో రేషన్ కార్డు లేకపోయినా సరే ఆరోగ్యశ్రీ సేవలు అందాలని ఆ దిశగా విధి విధానాలు రూపొందించాలని రేవంత్ రెడ్డి సూచించారు. రేషన్ కార్డుకు, ఆరోగ్యశ్రీ కార్డుకు లింకు పెట్టొద్దన్నారు. తెలంగాణలో అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయాలని... ఆర్ఎంపీ, పీఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలని కూడా సూచించారు. దీనిపై అధ్యయనం చేసి కొత్త జీవో విడుదల చేయాలన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు సీఎం. రూరల్ ఏరియాలో పనిచేసే వైద్యులకు పారితోషకం ఎక్కువ అందించి ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని కూడా చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతీ బెడ్‌కు ఒక సీరియల్ నెంబర్ ఉండేలా చర్యలు చేపట్టాలని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయం

మిగతా 2 లో

## డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు

- పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్ కఠిన ఆదేశాలు

2 లో..



## సమస్యలను పార్లమెంటులో లేవనెత్తుతాం

- వివిధ శాఖలకు చెందిన 31 అంశాలు పెండింగ్
- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

2 లో..



## ప్రభుత్వ భూముల కబ్జాపై మంత్రి ఆగ్రహం

- తక్షణం భూకబ్జాలపై దృష్టి పెట్టండి
- అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్ బాబు

2 లో..





## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటేయండి

- ఫిరాయింపులను కట్టడి చేయాల్సిందే
- సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించండి
- స్పీకర్‌ను కలిసిన బీఆర్ఎస్ బృందం

హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:

పార్టీ ఫిరాయింపుదారులపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, పార్టీలో ఎమ్మెల్యేల బృందం స్పీకర్‌ను కలిశారు. ఈ మేరకు స్పీకర్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం కేటీఆర్ విరిడియాతో మాట్లాడుతూ.. తమ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు పార్టీ మారారని తెలిపారు. స్పీకర్ ఆరు మాసాల్లోపు పార్టీ ఫిరాయింపుల ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. మణిపూర్‌లో ఓ ఎమ్మెల్యేను అలాగే డిస్ క్వాలిఫై చేశారని తెలిపారు. అనర్హతపై నిర్ణయాధికారం స్పీకర్‌కే ఉన్నప్పటికీ మూడు నెలల లోపు నిర్ణయం తీసుకోవాలని చెప్పిందని కేటీఆర్ అన్నారు. చేతిలో రాజ్యాంగం పట్టుకుని రాహుల్ గాంధీ ఫోజులు కొడుతూ.. బయట

మిగతా 2 లో



## జైలులో కవితకు అస్వస్థత

హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

2 లో..

## విద్యుత్ కమిషన్ విచారణ జడ్జిని మార్చండి

- రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం సూచన
- కేసీఆర్ పిటిషన్‌పై విచారణ

3 లో..



## అంగన్‌వాడీలకు పదవీ విరమణ ప్రయోజనం

- టీచర్‌కు రెండు లక్షలు, సహాయకులకు రూ.లక్ష
- మంత్రి సీతక్క ప్రకటన

7 లో..



## బంధువుల సూటిపోటి మాటలు

4 లో..

- నిజామాబాద్ జిల్లాలో నవ దంపతుల ఆత్మహత్య
- ఎస్ఐకి సెల్ఫీ వీడియో



## సమస్యలను పార్లమెంటులో
# లేవనెత్తుతాం

- వివిధ శాఖలకు చెందిన 31 అంశాలు పెండింగ్
- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**న్యూఢిల్లీ :** తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి వివిధ శాఖలకు చెందిన 31అంశాలు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండిరగ్‌లో ఉన్నాయని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇటీవల ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెండిరగ్ అంశాలపై కేంద్రమంత్రులతో మాట్లాడారని ఎంపీ చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ చేతగాని తనం వల్లే ఇప్పటివరకూ సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలుగా పార్లమెంట్‌లో రాష్ట్ర సమస్యలపై గళమెత్తుతామని ఆయన చెప్పుకొచ్చారు. బీజేపీ నుంచి గెలిచిన ఎంపీలు కూడా సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. 'బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ సమస్య చాలా రోజులుగా పెండిరగ్‌లో ఉంది. విభజన హామీల్లో మొదటగా ఇచ్చిన హామీ ఇది. తెలంగాణకు సైనిక్ స్కూల్ కేటాయించాలి. వరంగల్, కరీంనగర్‌లను స్మార్ట్ సిటీలుగా చేస్తామని కేంద్రం ప్రకటించింది, కానీ ఆ విషయాన్ని కన్ఫార్మ్ చేయడం లేదు. వెనకబడిన జిల్లాలకు స్పెషల్ అలవెన్స్ కింద రూ.450కోట్లు కేటాయిస్తామని కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది. ఆ నిధులను తెలంగాణకు ఇవ్వాలి. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ అంశాన్ని కూడా పార్లమెంట్‌లో లేవనెత్తుతాం. సింగరేణిని ప్రైవేట్ పరం చేయాలని కేంద్రం చూస్తోంది. దాన్ని అడ్డుకుంటాం. దీని కోసం 49వేల ఎకరాల భూమి ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి చెప్పింది. భువనగిరిలో హ్యాండ్లూమ్ పార్కు, రాష్ట్రంలో ఎఐఓఏర్పాటు చేయాలి. గత ఆరు నెలలుగా తెలంగాణలో స్వేచ్ఛ పాలన సాగుతోంది. మేము ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం' అని అన్నారు. రుణమాఫీపై విపక్షాలు విమర్శలు చేస్తున్నారని, నిజమైన రైతుకి మాత్రమే మాఫీ అందించేందుకు కొన్ని షరతులు పెట్టినట్లు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ గుండు సున్నాగా మారుతోందని ఎద్దేవా చేశారు. బీజేపీ వాళ్లు కూడా ఇతర రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుని మంత్రి పదవులు కట్టబెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా వారంతటికి వారే వచ్చి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలను బెదిరించి పార్టీలో చేర్చుకున్నట్లు గులాబీ నేతలు ఆరోపిస్తున్నారు. దానికి సంబంధించిన ఆధారాలు ఉంటే చూపించాలి.

ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ పూర్తిగా సహకరించిందని ఎంపీ కిరణ్ కుమార్ ఆరోపించారు.

## ప్రభుత్వ భూముల కబ్జాపై
# మంత్రి ఆగ్రహం

**తక్షణం భూకబ్జాలపై దృష్టి పెట్టండి**

**అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్ బాబు**

**ఖైరతా బాద్, ప్రజానావ:** హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనా అధికారులు స్పందించక పోవడంపై ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న ప్రాంతాల్లో రూ.కోట్లు విలువైన భూములను కబ్జాదారులు ఆక్రమించారని ఉన్నతాధికారులకు ఆయన లేఖ రాశారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమ యి ఫిర్యాదుతో అధికారులను మంత్రి శ్రీధర్‌బాబు అప్రమత్తం చేశారు. ఎమ్మె?ల్యే ఫిర్యాదును ప్రస్తావిస్తూ ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఉదాసీనత ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పురపాలక, పట్టణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి, తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఎండీ, హెచ్ఎండీఏ కమిషనర్లకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఖానామెట్ రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 41/14లోని 252.24 ఎకరాల భూమి ఉండగా 2008లో అప్పటి ప్రభుత్వం 180.13 ఎకరాలను హెచ్ఎండీఏకు కేటాయించింది. అందులో నుంచి 75 ఎకరాలను పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి సంస్థకు హెచ్ఎండీఏ బదిలీ చేసింది. హుడా ఆధీనంలోని 105.13 ఎకరాలు, టీజీఐఐసీ యాజమాన్యం ఆధీనంలోని 75 ఎకరాల్లో అత్యధిక భాగం కబ్జాదారుల ఆధీనంలోకి వెళ్లిందని శ్రీధర్‌బాబు తెలిపారు. శేరిలింగంపల్లి మండలం మియాపూర్ గ్రామంలోని 100, 101 సర్వే నంబర్లలోని 100 ఎకరాల భూమిపై కబ్జా యత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజావసరాలకు ఉపయోగపడాల్సిన విలువైన ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఉన్నతాధికారులు ప్రణాళిక రూపొందించి తక్షణం రంగంలోకి దిగాలని సూచించారు. నిర్దిష్ట కాలవ్యవధిలో సవిరీక్షలు నిర్వహించి క్షేత్ర స్థాయి సిబ్బందికి బాధ్యతను నిర్దేశిరచాలని చెప్పారు. ఆక్రమణల సమాచారం ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# జైలులో కవితకు అస్వస్థత

**హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు**



**న్యూ ఢిల్లీ :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయ్యి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం మధ్యాహ్నం వరకూ కూడా ఆరోగ్యంగానే ఉన్న ఆమె ఒక్కసారిగా అనారోగ్యంగా ఉన్నట్లు తీహార్ జైలు సిబ్బంది.. ఉన్నతాధికారులకు సమాచా రం అందించారు. దీంతో హుటాహుటిన జైలు నుంచి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం దీన్ దయాల్ ఆస్పత్రిలో కవితకు చికిత్స అందిస్తున్నారు. అయితే కవితకు ఏమైంది..? ఏ విషయంలో ఆస్పత్రికి తీసుకెళ్లారనే దానిపై ఇంతవరకూ క్లారిటీ రాలేదు. ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులెటిన్ రిలీజ్ చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. దీంతో పాటు ఆస్పత్రి సూపరిడెంట్.. వైద్య బృందం కలిసి విరీడియాతో మాట్లాడే ఛాన్స్ ఉందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఢిల్లీలోని బీఆర్ఎస్ నేతలను ఆస్పత్రికి పంపి.. ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అగ్రనేతలు కోరారు. దీంతో గు లాబీ నేతలు దీన్ దయాల్ ఆస్పత్రికి వెళ్తున్నా రు. ఇవాళ రాత్రికి బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీష్ రావులు ఢిల్లీకి వెళ్లడానికి సన్నాహాలు చేస్తున్నట్లుగా తెలిసింది. హెల్త్ బులెటిన్‌ను బట్టి ఢల్లీకి వెళ్లాలా..? వద్దా..? అనేది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. మరోవైపు.. టీవీలు, సోషల్ విరీడియాలో వార్తలు చూసిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు, అభిమానులు కంగారుపడుతున్నారు. కవిత ఆరోగ్యంగా ఉండాలని కార్యకర్తలు దేవుడిని ప్రార్థిస్తున్నారు. ఇక సోషల్ విరీడియా వేదికగా అయితే.. 'గెట్ వెల్ సూన్ అక్కా..' అంటూ పెద్ద ఎత్తున కామెంట్స్ చేస్తున్నారు.




## పాస్‌బుక్ ఆధారంగానే
# రూ.2లక్షల రుణమాఫీ

(మొదటిపేజీ తరువాయి)

ప్రమాణికంగా ముందుగా స్వల్పకాలిక రుణాలను మాఫీ చేస్తామని చెప్పింది.. రేషన్ కార్డు లేని వారికి ఆధార్ కార్డు ప్రమాణికంగా రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపింది. అయితే..రుణమాఫీ మార్గదర్శకాల విడుదల అనంతరం రాజకీయాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి.. షరతుల్లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి ఇదేంటంటూ అటు బీఆర్ఎస్ .. ఇటు బీజేపీ .. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్ అవుతున్నాయి.. రుణమాఫీ మార్గదర్శకాలతో ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని ప్రతిపక్షాలు విమర్శిస్తే.. రేషన్ కార్డు ప్రామాణికతపై ప్రతిపక్షాలు రైతులను రెచ్చగొడుతున్నాయని.. అర్హులందరికీ రుణమాఫీ చేసి తీరుతామని అధికార పార్టీ స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ సైతం క్లారిటీ ఇచ్చారు. భూమి పాస్ బుక్ ఆధారంగానే కుటుంబానికి రూ.2లక్షల పంట రుణమాఫీ చేస్తామన్నారు. కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు నిబంధన పెట్టామన్నారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 18న లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడిరచింది. జూల్కై 18న సాయంత్రంలోగా రైతుల రుణఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయి.. అదే రోజు రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమచేసుకుంటే బ్యాంకర్ల పైన కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం వెల్లడిచింది. ఇదిలావుంటే రుణమాఫీ మార్గదర్శకాలపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది.. ఆంక్షల పేరుతో రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందని.. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవడం సరికాదంటూ పేర్కొన్నారు. రేషన్ కార్డ్ తప్పనిసరి నిబంధనతో రైతులకు అన్యాయం జరుగుతుందని.. బీఆర్ఎస్ హయాంలో ఆంక్షల్లేకుండానే రుణమాఫీ చేసినట్లు తెలిపారు. షరతులు లేకుండా రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మొత్తంగా రుణమాఫీ ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని.. పీఎం కిసాన్ నిబంధనలు వర్తింపుతో రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. పీఎం కిసాన్ రూల్స్‌తో సగం మంది రైతులకే మాఫీ జరుగుతుందన్నారు. రైతుల సంఖ్యను కుదించడమే..ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోందని మాజీమంత్రి హరీష్‌రావు అన్నారు.

# డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు

- పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- కలెక్టర్ల సదస్సులో సీఎం రేవంత్ కఠిన ఆదేశాలు

**హైదరాబాద్, ప్రజానావ:** డ్రగ్స్ నియంత్రణ పైముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. డ్రగ్స్ నియంత్రణ పైన పోలీస్, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డ్రగ్స్ విక్రయిస్తున్న విదేశీయులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హైదరాబాద్ నగర శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలెక్టర్లు, ఎస్పీలో సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. మానవ అక్రమ రవాణా నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో పీస్ కమిటీలను పునరుద్ధరించాలని చెప్పారు.బాధితుల పట్ల ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి.. క్రిమినల్స్‌తో కాదని స్పష్టం చేశారు. డ్రంకన్ డ్రైవ్ తో పాటు డ్రైవ్ ఆన్ డ్రగ్స్ కూడా ఉండాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో రాత్రి పూట ఫుడ్ కోర్ట్‌ల విషయంలో ఇబ్బంది రానివ్వొద్దని సూచించారు. నకిలీ విత్తనాలు తయారు చేసే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా ప్రజా ప్రతినిధులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎవరో చెబితే కలెక్టర్లు,ఎస్పీలకు పోస్టింగ్‌లు ఇవ్వలేదని, సమర్థత ఆధారంగా నిర్ణయం తీసుకున్నామని తేల్చిచెప్పారు. కలెక్టర్లు తప్పని సరిగా క్షేత్రస్థాయి పర్యటనలు చేయాల్సిందేనని హుంకుం జారీ చేశారు. డీజీపీ నుంచి కానిస్టేబుల్ వరకు ఫిజికల్ పోలీసింగ్ నిర్వహించాలని సూచించారు. రైతు రుణమాఫీ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని వివరించారు. రుణమాఫీ అమలుపైన కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని చెప్పారు. నిర్లక్ష్యం కారణంగా ఏ ఒక్క రైతుకు నష్టం జరగొద్దని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.



# పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటేయండి

(మొదటిపేజీ తరువాయి)

ఫిరాయింపులు ప్రోత్సహిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. హర్యానాలో కాంగ్రెస్ ఎమ్మెల్యే బీజేపీలో చేరితే అక్కడ ఫిరాయింపులపై కాంగ్రెస్ పోరాడుతోందని అన్నారు. గోవాలో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పార్టీ మారబోమని ప్రమాణం చేయించారన్నారు. పార్టీ ఫిరాయింపులు అన్కెతికమని స్పీకర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారన్నారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని పిటిషన్ ఇచ్చామని కేటీఆర్ తెలిపారు. స్పీకర్ ఆ పది మందిపై అనర్హత వేటు వేస్తార ని నమ్మకం ఉందన్నారు. కడియం శ్రీహరి ముందు నుంచే కోవర్ట్‌గా ఉన్నారని అనుమానం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఓడిపోయిన అభ్యర్థులు కార్యక్రమాలు చేస్తున్నారని.. అధికారులు వారిని స్టేజి విరీద కూర్చోబెడున్నారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. పార్టీ ఫిరాయిం చిన వారిపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ... పార్టీ కండువాలు కప్పుకుని ఓడిన అభ్యర్థులు చెక్కులు పంపిణీ చేస్తున్నా రన్నారని సబిత అన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు రివ్యూ చేస్తే వచ్చే అధికారులను సస్పెండ్ చేస్తున్నారని తెలిపారు. 'ఇదేనా ప్రజాస్వామ్యం.. పాలన ఎటువైపు పోతుంది' అని ప్రశ్నిం ఓచారు. ప్రజల పక్షాన పోరాడితే కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. తమ హక్కులను పరిరక్షించాలని స్పీకర్‌ను కోరినట్లు తెలిపారు. భవిష్యత్‌లో ఇలా జరక్కుండా చూడాలని విజ్ఞప్తి చేశామని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రోటోకాల్ ఉల్లం ఘనలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నేత పద్మారావు అన్నారు. ప్రారంభాలకు, చెక్కుల పంపిణీకి ఓడిన అభ్యర్థులను అనుమతి ఇస్తున్నారన్నారు. మరి ఓడిన అభ్య ర్థులను అసెంబ్లీలోకి కూడా అనుమతిస్తారా అని స్పీకర్‌ను అడిగినట్లు తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో స్పీకర్‌ను పార్టీ ఎమ్మెల్యేలు కలిసి వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గాల్లో ప్రోటోకాల్ పాటించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని స్పీకర్‌కు ఎమ్మెల్యేలు వినతి పత్రం ఇచ్చారు.

## రేషన్ కార్డు
# లేకున్నా ఆరోగ్యశ్రీ

(మొదటిపేజీ తరువాయి)

అందేలా కలెక్టర్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. హాస్పిటల్స్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేక వ్యవస్థ ఉండేలా చూడాలన్నారు. ఇదిలావుంటే ఆరోగ్య శ్రీకి రేషన్ కార్డుతో పని లేకుండా చేసిన సీఎం మిగతా వాటికి కూడా ఇదే సూత్రం వర్తింప జేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు. ముఖ్యంగా రైతు రుణమాఫీకి కూడా రేషన్ కార్డు ఇతర పత్రాలు లేకుండానే ఇవ్వాలని సూచించారు. రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలని అన్నారు. రేషన్ కార్డుకు ఆరోగ్య శ్రీ లింకు పెట్టవద్దని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నాం. ఇదే సూత్రాన్ని రైతు రుణమాఫీకి వర్తింపజేయాలనీ రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నా. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా పాస్ బుక్ నే రుణమాఫీకి ప్రామాణికంగా?



### 18న రైతుల ఖాతాల్లో రుణమాఫీ

**రూ.6వేల కోట్లకుపైగా**

**జమ కానున్నట్లు తుమ్మల వెల్లడి**

**హైదరాబాద్, ప్రజానావ:** రాష్ట్రంలో పంట రుణాల మాఫీకి సంబం ధించి రైతుల ఖాతాల్లో ఈనెల 18న రూ.6వేల కోట్లకు పైగా జమ చేయనున్నట్టు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. భూమి పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ చేస్తామని, కుటుంబ నిర్ధారణకే రేషన్ కార్డు ప్రామాణిక మని స్పష్టం చేశారు. అర్హుల్కైతే రేషన్ కార్డు లేకున్నా రుణమాఫీ వర్తిస్తుందన్నారు. ఎమ్మెల్యేలు, ఐఏఎస్‌లు, ఉన్నతాధికారులకు రుణమాఫీ ఉండదని పేర్కొన్నారు. రాష్ట్రంలో 11.50లక్షల మంది రైతులు రూ.లక్ష వరకు రుణాలు తీసుకున్నారని తెలిపారు. దాదాపు 30లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసేందుకు రూ.31వేల కోట్లు అవసరమని మంత్రి వివరించారు. రాష్ట్రంలో పంట రుణాల మాఫీకి ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసిన విషయం తెలిసిందే. పథకం అమలు విధి విధానాలను వివరిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఒక రైతు కుటుంబానికి గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేయనుంది. రైతు కుటుంబం గుర్తింపునకు తెల్లరేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నట్లు ప్రకటించింది. అన్ని షెడ్యూల్డు, వాణిజ్య, ప్రాంతీయ గ్రావిరీణ, జిల్లా సహకార బ్యాంకుల నుంచి 2018 డిసెంబరు 12 నుంచి మంజూరైన, రెన్యువల్కైన రుణాలకు, 2023 డిసెంబరు 9 వరకు బకాయి ఉన్న పంట రుణాలకు, స్వల్పకాలిక రుణాలకు ఇది వర్తిస్తుందని... రుణాల అసలు, దానికి వర్తించే వడ్డీని కలిపి రూ.2 లక్షలు మాఫీ అవుతాయని ప్రభుత్వం తెలిపింది.



# విద్యుత్ కమిషన్ విచారణ జడ్జిని మార్చండి

- రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం సూచన
- కేసీఆర్ పిటిషన్‌పై విచారణ

**న్యూఢిల్లీ:** విద్యుత్ ఒప్పందాల్లో అవకతవకలకు సంబంధించిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ జడ్జిని మార్చాలని సుప్రీం కోర్టు సూచించింది. కమిషన్‌ను రద్దు చేయాలంటూ మాజీ సీఎం కేసీఆర్ దాఖలు చేసిన పిటీషన్‌పై మంగళ వారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ నరసింహారెడ్డిని మార్చాలని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. జస్టిస్ నరసింహారెడ్డి స్థానంలో ఎవరిని నియమిస్తారో చెప్పాలని ప్రభుత్వ తరఫు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీని సుప్రీంకోర్ట్ ధర్మాసనం కోరింది. మెరిట్స్‌పైన జస్టిస్ నరసింహారెడ్డి విలేకరుల సమావేశంలో తన అభిప్రాయాన్ని వెల్లడిరచడం తో ఆయనను కొనసాగించకూడదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. కాగా విద్యుత్ కమిషన్ జడ్జిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. మధ్యాహ్నం 2 గంటలకు కొత్త జడ్జి పేరును వెల్లడిస్తామన్న ప్రభుత్వ తరఫు న్యాయవాది సింఘ్వీ సుప్రీంకోర్టుకు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను రద్దు చేయాలంటూ మాజీ సీఎం కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ విచారణ జరిపారు. కేసీఆర్ తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. విద్యుత్ విచారణ కమిషన్ నియామకం లో పరిధిని అతిక్రమించారని, ట్రిబ్యునల్స్ ఉండగా, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలపై ఎలా న్యాయ విచారణ ఎలా వేస్తారని రోహత్గి వాదనలు వినిపించారు. కొత్త రాష్ట్రం ఏర్పడిన నేపథ్యంలో విద్యుత్ సంక్షోభం నేపథ్యంలో విద్యుత్ కొనుగోలు చేశామని, మార్కెట్ రేట్ కంటే తక్కువగా యూనిట్ రూ.3.90లకు మాత్రమే కొనుగోలు చేశారని చెప్పారు. 'నేను మాజీ ముఖ్యమంత్రిని. ఇప్పుడున్న సీఎం ఈ అంశంపై అనేక సార్లు ఆర్‌టీఐ వేశారు. ఇది కక్ష సాధింపు చర్య. విచారణకు ముందే దోషిగా తేలుస్తున్నారు. కమిషన్ ఛైర్మన్ విరీడియా సమావేశం పెట్టి మరీ చెప్తున్నారు. రాజకీయ దురుద్దేశ్యంతో చేస్తున్నారు' అని చెబుతున్న కేసీఆర్ వాదనలను ముకుల్ రోహత్గీ వినిపించారు

## సుప్రీం ఆదేశాలతో భుజాలు తడుముకోవద్దు

- విచారణ ఆపేయమని కోర్టు చెప్పలేదు
- తప్పు చేయకుంటే కమిషన్ ముందు హాజరు కావాలి
- టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ



**హైదరాబాద్, ప్రజానావ:** సుప్రీం కోర్టు తీర్పు పై కేసీఆర్ భుజాలు తడుముకుంటుండని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. టెక్నీకల్ పాయింట్స్ పై నే జడ్జిని మార్చి కొత్త జడ్జితో విచారణ చేయమన్నదని, బీఆర్ఎస్ నాయకులు తెలుసుకోవాలన్నారు. తప్పు చేయకుంటే విచారణ కమిషన్ ముందు హాజరుకావొచ్చుగా అని ఆయన వ్యాఖ్యానించారు. తప్పు చేయనప్పుడు ఎందుకు కల్వకుంట్ల కుటుంబంలో కలవరం అని ఆయన ప్రశ్నించారు. పది ఏండ్లలో 80 వేల కోట్ల అవినీతి చేశారని, గతంలోనే విద్యుత్ కొనుగోలు లో అవినీతి జరిగిందని చెప్పిన అని మధు యాష్కీ గుర్తు చేశారు. 138 కోట్లు కమిషన్ కేటీఆర్, హరీష్‌రావు తీసుకున్నారని చెప్పారన్నారు. తెలంగాణ రాకముందు మీ ఆస్తుల ఎంత అని, వచ్చాక ఆస్తులు ఎంత అని ఆయన అన్నారు. అన్ని బయటకు వచ్చి జైలుకు పోతారన్నారు. అభివృద్ధి పేరు పైన ,ప్రాజెక్టుల రి డిజైన్ పేరు మీద వేలాది కోట్లు దోచుకున్నారని, విచారణ ను అడ్డుకోవాలని కేసీఆర్ చూస్తున్నారన్నారు. సుప్రీం కోర్టు కేసీఆర్ అవినీతిని అడ్డుకోలేదన్నారు మధు యాష్కీ. కొత్త జడ్జి వచ్చి అవినీతిని బయటకు తీస్తాడని, గ్రీన్ ఛాలెంజ్ అని హడావిడి చేసే చెట్ల సంతోష్ పత్తా లేకుండా పోయిండన్నారు. వాళ్ళ ఆవిడా పేరుమీద నర్సరీ పెట్టి కోట్ల రూపాలను దోచుకున్నారని, దానిపై కూడా విచారణ చేపట్టాలని మధు యాష్కీ అన్నారు.

## 21న అఖిలపక్షం సమావేశం

### విపక్షనేతగా హాజరుకానున్న రాహుల్



**న్యూఢిల్లీ:** ఈనెల 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావే శాలను పురస్కరించుకుని ఒకరోజు ముందు జులై 21నసోమవారం అఖిల పక్ష సమావేశాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అన్ని పక్షాల సభా నాయకులు ఈ సమావేశానికి హాజరుకావాలని ప్రభుత్వం అహ్వానించినట్లు వర్గాలు మంళవారం తెలిపాయి. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికైన రాహుల్ గాంధీ ఈ అఖిల పక్ష సమావేశానికి హాజరైన పక్షంలో పార్లమెంట్ సమావేశాలకు ముందు జరిగే సాంప్రదాయక సమావేశంలో పాల్గొనడం ఇదే మొదటిసారి అవుతుంది. కాగా..జులై 21వ తేదీని తమ పార్టీ అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నందున అఖిల పక్ష సమావేశానికి తాము హారుకాలేమని టిఎంసి తెలియచేసినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. 1993లో పశ్చిమ బెంగాల్‌లో సిపిఎం నేతృత్వంలోని లెఫ్ట్ ఫ్రంట్ అధికారంలో ఉన్న కాలంలో జులై 21న కోల్‌కతాలోని రాష్ట్ర సచివాలయానికి ఊరేగింపుగా వెళుతున్న కాంగ్రెస్ మద్దతుదారులపై పోలీసులు జరిపిన కాల్పులలో 13 మంది మరణించారు. మరణించిన 13 మంది కాంగ్రెస్ మద్దతుదారులకు నివాళిగా జులై 21న సంస్మరణ దినాన్ని టిఎంసి పాటిస్తోంది. ఈ కాల్పులు జరిగిన సమయంలో పశ్చమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్నారు. 1998 జనవరి 1న తృణమూల్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసిన తర్వాత ప్రతి సంవత్సరం జులై 21న అమరవీరుల సంస్మరణార్థం ర్యాలీ నిర్వహిస్తోంది. పార్లమెంట్ బ్జడెట్ సమావేశాలు జులై 22న ప్రారంభమై ఆగస్టు 12న ముగియనున్నాయి. జులై 23న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బ్జడెట్ ప్రవేశపెట్టనున్నారు.



# ప్రజలతో మమేకం కండి

- మానవీయ కోణంలో చర్య తీసుకోండి
- తెలంగాణ సంస్కృతిలో మీరూ భాగస్వామ్యం కండి
- ప్రజలకు కళ్లు, చెవుల్లాగా మెదలండి
- క్షేత్రస్థాయి పర్యటనలతోనే సమస్యలకు పరిష్కారం
- కలెక్టర్ల సదస్సులో సీఎం రేంవత్ సూచన


**హైదరాబాద్, ప్రజానావ:** ప్రభుత్వానికి కళ్లు, చెవులు విరిరేనని కలెక్టర్లతో సిఎం రేవంత అన్నారు. కలెక్టర్లలో వివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చినవారు ఉన్నారు కనుక ప్రజల మనసెరిగి ప్రవర్తించాలని అన్నారు. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చొరవ తీసుకోవాలని అన్నారు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు లబ్ది చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ సంస్కృతిలో భాగస్వామ్యమైతేనే సరైన సేవలు అందించవచ్చున్నారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోండి. ఏసీ గదులకే పరిమితమైతే విరీకు కూడా సంతృప్తి ఉండదు. డిసెంబర్ 24న కలెక్టర్లతో తొలిసారి భేటీ నిర్వహించాం. ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించి లబ్దిదారులను గుర్తించాలని ఆదేశించాం. ఎన్నికల కోడ్ ముగియగానే కలెక్టర్ల బదిలీలు నిర్వహించాం. కలెక్టర్లలో వివిధ రాష్ట్రాలనుంచి ఇక్కడికి వచ్చినవారున్నారు. తెలంగాణ సంస్కృతిలో భాగస్వామ్యమైతేనే సరైన సేవలు అందించవచ్చు. తెలంగాణను విరీ సొంత రాష్ట్రంగా భావించి పనిచేయాలి. ప్రజలకు లబ్ది చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు ఉండాలి. ప్రజలు ఎప్పుడూ గుర్తుపెట్టుకునేలా పనిచేయాలని రేవంత్ అన్నారు. ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించనున్నారు. 9 కీలక అంశాలతో ప్రభుత్వం ఎజెండా రూపొందించింది. ప్రజాపాలన, ధరణి, వ్యవసాయం కాలానుగుణ పరిస్థితులు, ఆరోగ్యం సీజనల్ వ్యాధులు, వన మహోత్సవం, మహిళా శక్తి, విద్య, శాంతి భద్రతలు ఇతర భద్రతాపరమైన అంశాలు, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం తదితర అంశాలను అందులో ఉన్నాయి. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు.. పలు ముఖ్యమైన అంశాలపై అధికారులు వ్యవహరించాల్సిన తీరుపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించి నిజమైన లబ్దిదారులను గుర్తించాలని ఆ సమావేశంలో ఆదేశించామని తెలిపారు. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో విరీ నిర్ణయాలు ఉండాలి. ఒక శంకరన్, ఒక శ్రీధరన్‌లా సామాన్య ప్రజలు ఎప్పుడూ గుర్తు పెట్టుకునేలా విరీరు పనిచేయాలి. క్షేత్ర స్థాయిలో ప్రజల ఆలోచన ఏంటో తెలుసుకోండి.. విరీ ప్రతీ చర్య ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు తెలిసేలా ఉండాలి. ఈ ప్రజా ప్రభుత్వంలో పారదర్శక ప్రజాహిత పాలన అందించాలి. సంక్షేమం, అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత విరీపైనే ఉంది. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే' అని సీఎం స్పష్టం చేశారు. ప్రతీ పేద విద్యార్థి కోసం ప్రభుత్వం ప్రతీ నెలా రూ.85వేలు ఖర్చు పెడుతోందన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యా వ్యవస్థ అత్యంత కీలకమన్నారు. విద్యావ్యవస్థ దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రభుత్వ స్కూళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లు తీసుకోవాలన్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు బదిలీ అయితే.. విద్యార్థులు సొంత కుటుంబ సభ్యుడిలా స్పందించారని... అలాగే కలెక్టర్లు బదిలీ అయినా ప్రజల నుంచి అలాంటి స్పందన వచ్చేలా పనితనం ఉండాలని తెలిపారు. ప్రజావాణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఆరు గ్యారంటీలను పారదర్శకంగా అమలు చేసే బాధ్యత కలెక్టర్లపైనే ఉందన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రజలకు విశ్వాసం కల్పించాలని కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, సిఎస్ శాంతి కుమారి, వివిధ జిల్లాల కలక్టర్లు, ఎస్పీలు, ఇతర ఉన్నతస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా రైతు రుణమాఫీ పథకం

- సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్
- విధివిధానాలపై విపక్షాల అభ్యంతరం

**ఖైరతాబాద్, ప్రజానావ:** అన్నదాతలకు అండగా నిలిచేది రైతు రుణమాఫీ పథకం అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు రైతు రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ప్రజాప్రభుత్వ నిర్ణయాల్లో రైతుసంక్షేం ఉంటుందన్నారు. ఎంతకష్టమైనా.. ఏక కాలంలో రైతు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ దేనన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి పంద్రాగస్టులోపు రూ. 2లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామన్నారు. 2 లక్షల రైతు రుణమాఫీపై జూల్కె 15న తెలంగాణ ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. రూ.2 లక్షలలోపు పంట రుణాల మాఫీకి కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవాలని రాష్ట్ర? సర్కారు నిర్ణయించింది. అర్హుల గుర్తింపునకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటామని క్లారిటీ ఇచ్చింది. ఆగస్టు 15లోగా పంట రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ సర్కారు.. ఇందుకు సంబంధించిన గైడ్‌ల్కెన్స్‌ను అధికారికంగా విడుదల చేసింది. దీని ప్రకారం.. ఒక కుటుంబానికి గరిష్టంగా రూ.2లక్షల దాకా క్రాప్‌లోన్లు మాఫీ చేస్తారు. ముందుగా చెప్పినట్టు 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 మధ్య రైతులు తీసుకున్న స్వల్పకాలిక పంట రుణాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటారు. తాజా మార్గదర్శకాల ప్రకారం.. రాష్ట్రంలో ఉన్న రైతుల్లో అర్హులను ఎంపిక చేసే పక్రియ త్వరలోనే ప్రారంభిస్తారు. ముందుగా షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రావిరీణ బ్యాంకులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకులకు గైడ్‌ల్కెన్స్ చేరవేసి, ఆ ప్రకారం అర్హుల జాబితాలు సేకరిస్తారు. రూ.2 లక్షలకు మించి క్రాప్‌లోన్లు (అసలు, వడ్డీతో కలిపి) ఉన్న కుటుంబాలు ముందుగా బ్యాంకులకు బ్యాలెన్స్ అమౌంట్ కట్టాలి. ఆ తర్వాత మిగిలిన రూ.2 లక్షలను సర్కారు చెల్లిస్తుంది. అయితే తెలంగాణలో రుణ మాఫీపై రాజకీయ రణరంగం సృష్టిస్తోంది. రుణమాఫీకి రేషన్ కార్డును ప్రాతిపధికగా చేసుకోవడంపై విపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నమ్మకద్రోహంగా ఆరోపిస్తున్నాయి. భేషరతుగా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. లబ్దిదారుల సంఖ్యను తగ్గించుకునేందుకే ప్గవర్నమెంట్ ప్రయత్నిస్తుంది తప్ప ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన లేదని మండిపడుతున్నాయి. రైతులందరికీ మాఫీ చేయాల్సిన ప్రభుత్వం వడపోతకు ఎక్కువ ప్రధాన్యాత ఇచ్చిందన్నారు మాజీ మంత్రి హరీష్‌రావు. 2018 డిసెంబర్12 కంటే ముందు ఉన్న వారి రుణాలు ఎందుకు మాఫీ చేయడం లేదని ప్రశ్నించారు. రైతులకు రుణభారం తగ్గిస్తుందని అనుకుంటే... ప్రభుత్వం తన భారాన్ని దించుకునే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. రేషన్ కార్డు, ప్రామాణికం అంటేనే లక్షల మంది రైతుల ఆశలపై నీళ్లు చల్లినట్టు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్గ÷తులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో స్పష్టమైన హావిరీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మాయమాటలతో మభ్యపెడుతోందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల రూపాయలు రుణాలు తీసుకున్న వారి జాబితాను వెంటనే రిలీజ్ చేయాలని మార్గదర్శకాలను కూడా సవరించాలని డిమాండ్ చేశారు. రేషన్ కార్డు లేని వాళ్లు, పింక్ కార్డు ఉన్న వారి పరిస్థితి ఏంటని నిలదీశారు. లాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేసింది బీజేపీ. ఆ పార్టీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ... అందరికీ రుణమాఫీ ఇవ్వలేక ప్రభుత్వం కొత్త కథలు చెబుతోందని మండిపడ్డారు. ఎన్నికల ట్కెంలో హావిరీ ఇచ్చినప్పుడు ఇలాంటి షరతులు గురించి ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని ప్రభుత్వం ఇప్పుడు అదే రేషన్ కార్డును ప్రామాణికంగా ఎలా తీసుకుటుందని నిలదీశారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతుందని రాజకీయ, ఆర్థిక రంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. పీఎం కిసాన్ డేటాకు జోడిస్తే చాలా మంది నష్టపోతారని చెబుతున్నారు. రేషన్ కార్డుతో ముడిపెట్టడమే కాకుండా స్వల్ప కాలిక పంట రుణాలకే మాఫీ వర్తిస్తుందని చెప్పడం కూడా ప్రభుత్వానికి ఎదురు దెబ్బే అంటున్నారు.

ఇప్పటికే నిరుద్యోగ యువత నిరసనలు చేస్తున్నారని ఇప్పుడు రైతులు కూడా రోడ్లపైకి వచ్చే అవకాశం ఉందంటున్నారు.



## శ్రీశైలం ఎడమగట్టులో జలవిద్యుత్ ఉత్పత్తి

### ప్రారంభించిన తెలంగాణ

**శ్రీశైలం, ప్రజానావ:** శ్రీశైలం ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని తెలంగాణ జెన్‌కో ప్రారంభించింది. ఉదయం ఏపీ జెన్‌కో కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించగానే తెలంగాణ ఎడమగట్టు జల విద్యుత్ ఉత్పత్తిని అధికారులు ప్రారంభించారు. 2 యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 12,713 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ఏపీ కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 4 యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ.. 15,919 క్యూసెక్కుల నీటిని దిగువ నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు అధికారులు. ప్రస్తుతం కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. అయితే.. శ్రీశైలం డ్యామ్‌కు ఇన్ ఫ్లో నిల్‌గా ఉంది. ఔట్ ఎ÷-లో 28, 436 క్యూసెక్కులుగా ఉంది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 812.30 అడుగులుగా ఉంది.. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం ప్రాజెక్టులో 35.6802 టీఎంసీల నీటి నిల్వ ఉంది.. అయితే, జులై 15వ తేదీ దాటినా.. చెప్పుకో దగిన స్థాయిలో కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టులకు నీరు చేరడం లేదు.. దీంతో.. శ్రీశైలం ఎప్పుడు నిండుతుందా.. నాగార్జున సాగర్‌కు నీరు చేరేది ఎప్పుడు.. ఇలా దిగువ ప్రాజెక్టుల్లో నీటి కోసం.. రైతులు ఎదురుచూస్తున్నారు.

## ఉగ్రదాడులకు దీటైన జవాబిస్తాం

### మాజీమంత్రి అనురాగ్ ఠాకూర్ హెచ్చరిక

**శ్రీనగర్ :** జమ్ము కశ్మీర్‌లోని దోడాలో జరిగిన ఉగ్రదాడిలో నలుగురు జవాన్లు మరణించిన ఘటనపై బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ స్పందించారు. ఉగ్ర దాడులకు పాల్పడే వారిపై గతంలో కఠిన చర్యలు చేపట్టడం జరిగిందని, ఇప్పుడు కూడా ఉగ్ర మూకను అలాగే అణిచివేస్తామని అన్నారు. జమ్ము కశ్మీర్‌లో కొందరు శాంతిని భగ్నం చేయాలనుకుంటున్నారని చెప్పారు. కానీ అలాంటి ఘటనలకు మన భద్రతా దళాలు దీటుగా బదులిస్తాయని ఆయన హెచ్చరించారు. కాగా, దోడా జిల్లాలోని దెసా అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో భారత సైన్యం, స్థానిక పోలీసులు సోమవారం రాత్రి 7.45 గంటలకు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో టెర్రరిస్టులు, భద్రతాసిబ్బందికి మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు ఆర్మీ సిబ్బందితోపాటు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు.వారిని దవాఖానకు తరలించగా ఆర్మీ అధికారితోపాటు మరో ముగ్గురు జవాన్లు మరణించారని అధికారులు తెలిపారు.రాత్రి 9 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ ప్రారంభమైందని, భారీ కాల్పులు జరిగాయని ఇండియన్ ఆర్మీ ఎక్స్ వేదికగా ప్రకటించింది. 20 నిమిషాలకుపైగా కాల్పులు జరిగాయని పేర్కొంది. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వెల్లడించారు. ఆపరేషన్ ఇంకా కొనసాగుతున్నదని అధికారులు తెలిపారు. ఈ దాడికి పాల్పడింది తామేనని పాకిస్థాన్ ఉగ్రసంస్థ జైషే మహమ్మద్‌కు చెందిన కశ్మీర్ టైగర్ ప్రకటించింది.





# బస్తీ సమస్యలను పరిష్కరించాలి

- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి
- భర్తతో కలిసి తార్నాక డివిజన్‌లో పర్యటన

**తార్నాక, ప్రజానావ:** తార్నాక డివిజన్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని క్యాంపు నెంబర్ 6వ బస్తీలో జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, ఆమె భర్త టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు, కాంగ్రెస్ నేత మోతె శోభన్ రెడ్డి అధికారులతో పర్యటించారు. బస్తీలోని వీధుల్లో పర్యటిస్తూ రోడ్డు, విద్యుత్, పారిశుద్ధ సమస్యల్ని పరిశీలించి సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కారం అయ్యే సమస్యల్ని పరిష్కరించాలని ఆదేశించారు. అదే విధంగా జటిలమైన సమస్యలకు సైతం శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బస్తీ మీద ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నందుకు బస్తీ మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ డిప్యూటీ మేయర్ దంపతులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ రజినీ కాంత్, రాంకి ఇన్‌చార్జి దశరథ్, ఎంటోమాలోజి ఇన్‌చార్జి రాజశేఖర్, ఇతర అధికారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఇద్దరు దొంగల అరెస్ట్

**మెట్‌పల్లి, ప్రజానావ:** వాహన దొంగతనాల కేసులలో ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసినట్లు మెట్ పల్లి డిఎస్పి ఉమా మహేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో యాశాడ వెంకటి అను వ్యక్తి అతని యొక్క మహేంద్ర ట్రాక్టర్ ట్రాలీని మండలంలోని చౌలమద్ది గ్రామ శివారులో నిలిపి ఉంచాడు.ఆ ట్రాక్టర్ ట్రాలి చోరీకి గురైనది. ఈ నెల 12న చెప్యాల శంకర్ అను వ్యక్తి మెట్ పల్లి మార్కెట్ యార్డ్ దగ్గర ఉన్న మణికంఠ వైన్స్ దగ్గర తన టీవీఎస్ స్టార్ సిటీ ద్విచక్ర వాహనం పార్కింగ్ చేయగా ఆ వాహనం కూడా దొంగతనానికి గురైనది. మంగళవారం బస్ డిపో వద్ద మధ్యాహ్నం సమయంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితులు ఇద్దరు అనుమానా స్పదంగా తిరుగుతుండగా వారిని అదుపులో కి తీసుకొని విచారించడం జరిగింది. విచారణ లో మొదటి వ్యక్తి కోరుట్ల మండల రామారాపల్లె కు చెందిన పొన్నం రవీందర్ గౌడ్ అని అతను వ్యవసాయం చేస్తూ ట్రాక్టర్ ట్రాలీలు కొనడం, అమ్మడం చేస్తుంటాడని తెలిపారు.ఆ క్రమంలో ట్రాక్టర్ల కోసం చుట్టుపక్కల గ్రామాలలో వెతుకు తుండగా చౌలమద్ది గ్రామ శివారులో ట్రాలీ కన బడగా దానిని దొంగిలించి కొన్ని రోజుల తర్వాత అమ్ముదామని అనుకోని దాని రంగు మార్చి ఒక చోట దానిని దాచి పెట్టినాడు. మరియొక వ్యక్తి మల్లాపూర్ మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన మదికుంట మహేష్ అను వ్యక్తి త్రాగుడు కు బానిస అయి, జల్సాల కొరకు దొంగతనాలు చేయాలనీ నిర్ణయించుకొని మెట్ పల్లి మార్కెట్ యార్డ్ దగ్గర్లో మణికంఠ వైన్స్ దగ్గర టీవీఎస్ స్టార్ సిటీ అనే ద్విచక్ర వాహనాన్ని దొంగిలించి పారిపొయినాడు.వీరు ఇద్దరు ట్రాలీని మరియు ద్విచక్ర వాహనాన్ని అమ్మడానికి మెట్ పల్లి వైపు వస్తుండగా వాహన తనిఖీలు చేస్తున్న మా పోలీస్ లకు పట్టుబడినారు అని తెలిపినారు. తక్కువ కాలంలోనే దొంగలను పట్టుకున్న సిఐ నిరంజన్ రెడ్డి, ఎస్ ఐ చిరంజీవి, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



# గుడుంబా పట్టివేత

**మెట్‌పల్లి, ప్రజానావ:** ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామ శివారులో ప్రభుత్వ నిషేధిత గుడుంబా ను పట్టుకున్నట్లు ఎస్ ఐ అనిల్ తెలిపారు. మంగళవారం గ్రామంలో గుడుంబా అమ్ముతున్నారని సమాచారం రాగా ఎస్ఐ తన సిబ్బందితో గ్రామంలోని గుండవేన భూమన్న అను వ్యక్తి ఇంటిపై దాడి చేయడం జరిగింది. అతని ఇంటి వెనకాల ఆవరణలో సుమారు పది లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబా స్వాధీనపరచుకొని నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించమని ఎస్ఐ తెలిపారు.

# బంధువుల సూటిపోటి మాటలు

- నిజామాబాద్ జిల్లాలో నవ దంపతుల ఆత్మహత్య
- ఎస్ఐకి సెల్ఫీ వీడియో





**నిజామాబాద్ బ్యూరో, ప్రజానావ:** బంధువుల సూటిపోటి మాటలతో నవ దంపతులు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం ఫకీరాబాద్‌లో విషాదం నింపింది. మృతులు పోతంగల్ మండలం హెగ్డోలి గ్రామానికి చెందిన బండారి అనిల్ కుమార్ శైలజ పోలీసులు గుర్తించారు. వీరికి గత సంవత్సరం క్రితమే వివాహం జరిగినట్లు సమాచారం. సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండలం హెగ్డోలికి చెందిన అనిల్ (28), అదే మండలానికి చెందిన శైలజ (24)కి ఏడాది కిందటే వివాహమైంది. ఎంతో సాఫీగా సాగుతున్న వీరి కాపురంలో బంధువులు సందడి చేశారు. దంపతులిద్దరూ ఇంటర్వ్యూకు వెళ్తున్నామని కుటుంబసభ్యులకు చెప్పి సోమవారం ఇంటి నుంచి వెళ్లిపోయారు. అనంతరం భార్యాభర్తలిద్దరూ గతంలో తప్పు చేశారంటూ సెల్ఫీ వీడియో చిత్రీకరించారు, భర్త క్షమించినా.. బంధువులు సూటిపోటి మాటలతో చిత్రహింసలకు గురిచేస్తున్నారు. తమపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తట్టుకోలేక వారిద్దరూ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకోవాలనుకుంటున్నట్లు వీడియో చిత్రీకరించారు. అనంతరం ఈ వీడియోలను కోటగిరి ఎస్ఐ సందీప్‌కు పంపించారు.

## కాపాడలేకపోయామని ఎస్ఐ ఆవేదన

ఈ వీడియో చూసిన అతను వెంటనే నవీపేట్ ఎస్ఐ యాదగిరిగౌడ్‌ను వీడియోతో పాటు వారి సెల్‌ఫోన్ నంబర్‌తో అప్రమత్తం చేశాడు. ఆత్మహత్య చేసుకునేందుకు దంపతులు గోదావరికి వస్తున్నట్లు వీడియోలో ఉంది. ఆ సమాచారం మేరకు స్థానిక పోలీసులు బాసర వంతెన వద్దకు వెళ్లి మాటువేశారు. ఎంత వెతికినా జాడ దొరకలేదు. దీంతో బాధితురాలి ఫోన్ నంబర్‌ను ట్రాక్ చేయగా ఫకీరాబాద్-మిట్టాపూర్ మధ్య ఉన్నట్లు గుర్తించారు. వెంటనే ఎస్సై నవీపేటకు వెళ్లడానికి చాలా ఆలస్యమైంది. రైలు పట్టాలపై అనిల్, శైలజ మృతదేహాలు లభ్యమయ్యాయి. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. వాళ్లిద్దరూ చేసిన తప్పేంటి అనే విషయంపై కుటుంబ సభ్యులను అడిగితెలుసుకో నున్నారు. తప్పును భర్త క్షమించినా.. బంధువులు చిత్రహింసలకు గురిచేయడంపై ఆరా తీస్తున్నారు. వీరిద్దరిని కాపాడలేకపోయామని ఎస్ఐ ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రభుత్వం ప్రొటోకాల్ నిబంధనలు పాటించడం లేదని నిరసన



**సికింద్రాబాద్, ప్రజానావ:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బోనాల పండుగ చెక్కుల పంపిణీ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోటోకాల్ నిబంధనలు పాటించడం లేదని ఆరోపిస్తూ సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తలు మంగళవారం సీతాఫల్‌మండిలోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ వద్ద శాంతియుత నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ (సీతాఫల్‌మండి), కంది శైలజ (బౌదనగర్), రాసూరి సునీత రమేష్ (మెట్టుగూడ), లింగని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ (అడ్డగుట్ట) సహా సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన అధికారులు, పలువురు ఉన్నతాధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు ఆలకుంట హరి, వివిధ డివిజన్‌లకు చెందిన నాయకులు, మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు స్టాలిన్, ఇతర మహిళా నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎమ్మెల్యేకు ముందస్తు సమాచారం లేకుండా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించడం శోచనీయమని కార్పొరేటర్లు విమర్శించారు. రానున్న రోజుల్లో ఇలాంటివి కొనసాగితే తీవ్ర పరిణామాలుంటాయని అధికారులను హెచ్చరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఆలకుంట హరి, లింగని శ్రీనివాస్, బెజ్జంకి రాజేష్, దేవయ్య, పాక సాయి, యర్రా నాగు, సునీల్ ముదిరాజ్, మహేశ్, చింతకింది మల్లేశ్, హోషమ్, శివశంకర్, ప్రశాంత్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

**బీజేపి కౌన్సిలర్ రుద్ర సుజాత శ్రీనివాస్**



**కోరుట్ల, ప్రజానావ:** కోరుట్ల పట్టణం లో సోమ వారం రాత్రి 12 గంటల నుండి సోషియల్ మీడియా లో బీజేపి కౌన్సిలర్ రుద్ర సుజాత భర్త, బీజేపి నా యకులు రుద్ర శ్రీనివాస్ పై ఒకే సారి ముగ్గురు వేరు వేరుగా ఆరోపణలు చేస్తూ వీడియో లు వైరల్ చేశా రు. ఈ నేపథ్యంలో మంగళవారం కౌన్సిలర్ రుద్ర సుజాత శ్రీనివాస్ దంపతులు వారి కార్యాలయం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కౌన్సిలర్ గా తమ వార్డ్ లో రోడ్ పై మెట్లు నిర్మాణం చేసిన చౌహాన్ మహదేవ్ పై మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేసిన విషయం వాస్తవం కాగా కమీషనర్ నోటీస్ జారి చేశా రు అని స్పష్టం చేశారు.వారు తమ పై డబ్బులు తీసు కొన్నట్లు ఆరోపించడం సరి కాదు అన్నారు.మరో మహిళ కంఠం అంజమ్మ అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం చేయగా పిర్యాదు చేయగా నోటీస్ జారి చేశారని చెప్పారు. మరొక వీడియో లో గంటేడి అన సుర్య భూమిని కబ్జా చేసినట్లు ఆరోపించారని ,అట్టి భూమిని ఆర్వో అర్ ద్వార సంబంధిత అధికారులు పాస్ బుక్ జారి చేయగా హై కోర్ట్ ను ఆశ్రయించగా తీర్పు తమ పక్షాన వచ్చిందని చెప్పారు.చట్ట బద్ధం గా వున్నామని తమ పార్టీ వ్యక్తే వీరిని ప్రోత్సహించి బురద జల్లే ప్రయత్నం చేశారు.అని తనను రాకీయం గా ఎదురుకోవాలి కానీ ఇలాంటి చవకబారు రాజకీయం చేయవద్దని హితువు చెప్పారు. ఆయనపై ఎంపీ ధర్మపురి అరవింద్ కు పిర్యాదు చేయనున్నట్లు రుద్ర శ్రీనివాస్ పేర్కొన్నారు.కౌన్సిలర్ గా తమ వార్డ్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కమీషనర్ కు ఫిర్యాదు చేయగా నోటీస్ లు జారీ చేసి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. అక్రమ నిర్మాణాల పై మున్సిపల్ కమీషనర్ మరియు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోకపోతే ఆమరణ దీక్షను చేపడతానని రుద్ర సుజాత శ్రీనివాస్ లు స్పష్టం చేశారు.

# నిజామాబాద్ ఎంపీ కి పరామర్శ




**మెట్‌పల్లి, ప్రజానావ:** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ తండ్రి ధర్మపురి శ్రీనివాస్ ఇటీవల పరమపదించారు.ఈ సందర్భంగా మెట్ పల్లి ఆర్ఎస్ఎస్ సభ్యులు ఎంపీ అరవింద్ ను నిజామాబాద్ లో వారి స్వగృహంలో కలసి పరామర్శించడం జరిగింది.రాష్టానికి వారి తండ్రి సేవలు వెలకట్టలేనివని, వారి మరణం దేశానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ నాయకులు గుంటుక గంగాధర్, బెజ్జారపు మురళి, ఆర్మూర్ పోచయ్య, రాంపెల్లి రఘుపతి, ఎలగందుల హన్మాండ్లు, పోతు లక్ష్మణ్, డా.లింబాద్రి, ఒడ్డెపెల్లి చిన్నయ్య, అడ్డగట్ల నర్సయ్య, ఎలిగేటి సురేష్, అంబల్ల జగన్, గుండు మోహన్ పోహార్ తుకారాం, మర్రి భాస్కర్, గుండు ప్రభాకర్, అరిగెల సత్యనారాయణ, దేశరాజ్ దేవలింగం విద్యాపీఠం నుండి గుంటుక గౌతమ్, గుంటుక మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన వ్యక్తికి రిమాండ్

**సిరిసిల్ల, ప్రజానావ:** చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన వ్యక్తిని రిమాండ్ చేసినట్లు సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి పేర్కొన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన బాసా ఎల్లవ్వ గత నెల 21న రాత్రి తన ఇంటి ముందు నిద్రిస్తున్న సమయంలో మెదక్ జిల్లా గజ్వేల్‌కు చెందిన పర్వతం నర్సింలు (28), సిద్దిపేట జిల్లా దుబ్బాకకు చెందిన మరో వ్యక్తితో కలిసి ద్విచక్ర వాహనంపై వచ్చి ఎల్లవ్వ మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును ఎత్తుకెళ్లారు. వాహనంపై పారిపోతున్న సమయంలో అదే గ్రామానికి చెందిన తాటిపల్లి బాలకిషన్, ఎడ్ల రమేశ్ ఫోన్లను కూడా లాక్కొని వెళ్లారు. బాధితురాలు ఎల్లవ్వ ఫిర్యాదు మేరకు అప్పటి సీఐ సదన్ కుమార్ కేసు నమోదు చేసుకున్నారు. ప్రస్తుత సీఐ మొగిలి పోయిన మొబైల్ నెంబర్ ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానంతో నిందుతులు సిరిసిల్ల వైపు వస్తున్నారన్న సమాచారం మేరకు తంగళ్లపల్లి గ్రామ శివారులో పర్వతం నర్సింలు ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వద్ద నుంచి మూడు తులాల బంగారు గొలుసుతో పాటు ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమాండ్‌కి తరలించినట్లు వెల్లడించారు. పరారీలో ఉన్న మరో నిందుతుణ్ణి త్వరలో పట్టుకోవడం ఈ సందర్భంగా సీఐ పేర్కొన్నారు.

# విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురికి రిమాండ్

**గంభీరావుపేట, ప్రజానావ:** పోలీసుల విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా, శాంతిభద్రతలకు భంగం కలిగించిన ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 14న లింగన్నపేట గ్రామానికి చెందిన శ్రీనాథ్ అనే యువకుడు పురుగుల ముందు ఆత్మహత్య చేసుకున్నాడు. దీనికి తన ప్రేమికురాలే కారణమని మృతుడు శ్రీనాథ్ తరఫును బంధువులు, స్నేహితులు పోలీసులు చెప్పినా వినకుండా రోడ్డుపై రాస్తారోకోకు దిగారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అక్కడితో ఆగకుండా శ్రీనాథ్ మృతదేహాన్ని గాంధీ విగ్రహం వద్దకు తరలించారు. ఈ క్రమంలో నచ్చజెప్పేందుకు ప్రయత్నించిన పోలీసులను పక్కకు తోయడమే కాకుండా వారి విధులకు ఆటంకం కలిగించారు. ఈ ఘటనలో మొత్తం 23మందిపై కేసు నమోదు చేశారు. విచారణలో భాగంగా మంగళవారం లింగన్నపేట గ్రామానికి చెందిన ఈసానిపల్లి శేఖర్ అలియాస్ రాజశేఖర్, గంగి నరేశ్ అలియాస్ నరేందర్, కొత్తపల్లి ప్రవీణ్‌లను రిమాండ్ చేసి కరీంనగర్ జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు. మిగతా వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని చెప్పారు. చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



## ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలి

### పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నూర్‌సింగ్, నవీన్‌యాదవ్

**నేరడిగొండ, ప్రజానావ:** ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు పారదర్శ కంగా నిర్వహించాలని కోరుతూ మంగళవారం ఐటీడీఏ డిడిటిడబ్ల్యూ అధికారి దిలీప్ కుమార్ ను పిఆర్టియు టిజి ఆదిలాబాద్ జిల్లా శాఖ కమిటీ సభ్యులు పలు సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయుల బదిలీ లు పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. ఈ ఉపాధ్యాయుల ఆన్లైన్ దరఖాస్తూలను మరో రెండు రోజులు పొడగించాలని, 317 జివో ద్వారా బదిలీ అయిన వారికి వారి పాత స్థానాన్ని చూపిస్తూ పాయింట్స్ కేటాయించాలని కోరారు. మ్యూచువల్ లో బదిలీ అయిన ఉపాధ్యాయులకు కూడా బదిలీలో అవకాశం కల్పించాలన్నారు. పండిత్ తెలుగు, హిందీ, పిఇటి పోస్టులను ఉన్నతీకరించడం పట్ల పై అధికారులకు విన్నవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాదవ్ ప్రకాష్, దినేష్, బాబు సింగ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తిని సద్వినియోగించుకోవాలి

- సెర్ప్ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు రుణాలందివ్వాలి
- వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా కృషిచేయాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్‌ఘన్‌పూర్, ప్రజానావ:** మహిళలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం రూపొందించిన మహిళాశక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి గారు అన్నారు. ఘనపూర్ మండలం, శివునిపల్లి గ్రామంలోని, కె.ఆర్ గార్డెన్స్ నందు సెర్ప్ మహిళా శక్తి కార్యక్రమాల అమలుపై నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో ఎంపీ.డా. కడియం కావ్య గారితో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. మహిళా సాధికారతకు ఈ పథకం దోహదపడుతుందని.. సెర్ప్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు రాయితీ రుణాలిచ్చి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. మహిళాశక్తి పథకంపై అవగాహన కల్పించేందుకు అవసరమైతే ప్రత్యేక శిక్షణ యూనిట్లు నెలకొల్పేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు సూచించారు. మత్స్య, పశుసంవర్ధకశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు సమన్వయంతో లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రోత్సహించాలన్నారు. మూడు నెలలకు ఒకసారి అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. అధికారులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి యూనిట్లపై లబ్ధిదారులకు ప్రోత్సాహకం అందించాలని సూచించారు. అధికారుల టార్గెట్ లపై ఇంప్రూమెంట్ కనిపించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్‌హెచ్‌జీ లోన్ల ద్వారా సబ్సిడీని లింక్ చేస్తే పేదవారికి మరింత మేలు జరుగుతుందని అందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గారు తెలిపారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో మహిళా సమైక్య భవనాలను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. వీఓఏల వేతనాల పెంపు విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్తానన్నారు. నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని, ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని అన్నారు.

### మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య మాట్లాడుతూ మహిళల అభివృద్ధితోనే దేశ పురోగతి సాధ్యమవుతుందన్నారు. మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రతి మండలంలో మహిళా సంఘాలతో సమావేశాలు నిర్వహించి ఔత్సాహిక మహిళా సంఘాలను మహిళా శక్తి పథకం ద్వారా యూనిట్లు ప్రారంభించే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఇంటిని చక్కదిద్దే మహిళలకు గ్రామాన్ని చక్క దిద్దే శక్తి ఉంటుందన్నారు. రాష్ట్ర ఆదాయంలో మీ అందరి భాగస్వామ్యం ఉందన్నారు. బాధ్యతాయుతంగా పనిచేసి టార్గెట్లను రీచ్ అవ్వాలని సూచించారు. వీఓఏల ఆరోగ్య దృష్ట్యా హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మొగులప్ప, అడిషనల్ డీఆర్డీఓలు జనగాం శ్రీనివాస్, సుధీర్, ఏసీపీ శర్మ, డీపీఎంఎస్, ఏపీఎంఎస్, సీసీఎస్, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.



# సూక్ష్మ సేద్యం.. సర్కారు సాయం

## రైతులకు సబ్సిడీపై డ్రిప్పు, స్ప్రింక్లర్లు

## నాలుగేళ్ల అనంతరం ప్రారంభం




సూక్ష్మసేద్యానికి సర్కారు సాయం అందిస్తోంది. 2020-21లో సబ్సిడీపై రైతులకు పరికరాలు అందించిన హార్టికల్చ ర్ అధికారులు నాలుగేళ్ల అనంతరం మళ్లీ పునఃప్రారంభిం చారు. అయితే సరపడా పరికరాలు రాకపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. 12 శాతం జీఎస్టీ జిల్లాకు ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో 240 యూనిట్ల స్ప్రింక్లర్లు, 1000 ఎకరాలకు సరిపడ యూనిట్ల డ్రిప్పు పరికరాలు వచ్చాయి. ఒక్కో యూనిట్ ఎకరం నుంచి ఎకరంన్నరకు వస్తోంది. కాగా స్ప్రింక్లర్ ఒక్కో యూనిట్ ధర రూ. 15 వేలు ఉండగా అందులో సగం సబ్సిడీని ప్రభుత్వం ఇస్తోం ది. మిగితా సగం రూ.7,500 సదరు రైతు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే డ్రిప్పు యూ నిట్ ధర రూ.23 వేల పై చిలుకు ఉండగా ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం సబ్సిడీ కింద అందజేస్తున్నారు.ఇతర కులాల రైతులకు 90 శాతం సబ్సిడీపై ఇవ్వనున్నారు. ఇందులో ఐదెకరాల లోపు ఉన్న రైతులకు మాత్రమే 90 శాతం సబ్సిడీ వస్తోంది. అయితే జీఎస్టీ 12 శాతం మాత్రం అందరూ చెల్లించాల్సిందే. ఇందులో ఎవరికీ మినహాయింపు లేదు.

– నేరడిగొండ, ప్రజానావ

### సరిపడా రాని పరికరాలు

నాలుగేళ్లుగా సూక్ష్మ, సేద్య పరికరాలైన డ్రిప్పు, స్ప్రింక్లర్లు రాకపోవడంతో అన్నదాతలు ఆశగా ఎదురు చూస్తున్నారు. జిల్లాలో 90 శాతానికి పైగా బోరుబావుల ఆధారంగా వ్యవసాయం చేస్తున్నారు. కాగా ఇప్పటికీ స్ప్రింక్లర్ల కోసం రైతులు ముందస్తుగా మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని,సంబంధిత అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన స్ప్రింక్లర్ల యూనిట్లు మాత్రం 240 మాత్రమే కావడంతో ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి సీరియల్ ప్రకారం ఇవ్వనున్నట్లు తెలిసింది. డ్రిప్పు మాత్రం వెయ్యి ఎకరాలకు సరిపడా యూనిట్లు మంజూరైంది. దీని కోసం గతంలో కొంతమంది రైతులు దరఖాస్తు చేసుకోగా, కొత్తగా అవసరం ఉన్న రైతు లు బ్యాంకు డీడీ రూపంలో రైతుల వాటా చెల్లించి తీసుకుంటున్నారు. కాగా ఈ ఏడాది సరైన వర్షాలు లేకపోవడంతో బోరుబావుల్లో నీటి ఊటలు గణనీయంగా తగ్గాయి. బోర్ల నుంచి వచ్చే కొద్దిపాటి నీటితో డ్రిప్పు, స్ప్రింక్లర్ల ఆధారంగా సాగు చేసేందుకు ఎక్కువ మంది రైతులు ఈ పరికరాలు తీసుకుంటున్నారు. నేరుగా ఒక ఎకరం సాగు చేసే నీటితో సూక్ష్మ సేద్యం ద్వారా ఐదెకరాల్లో పంటలు సాగు చేయవచ్చని ఉద్యానవన శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే ఉద్యానవనశాఖలో పనులు ఏ మాత్రం ముందుకు సాగడం లేదు. సిబ్బంది కొరతతో పనులు నత్తనడకన సాగుతున్నాయి.ఫలితంగా రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు.దరఖాస్తు చేసుకోవాలంటే రైతు పట్టా పుస్తకం,ఆధార్ కార్డు,ఫోటో,బ్యాంక్ ఖాతా అకౌంట్ తో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి.

### రైతులు సద్వినియోగం చేసుకోవాలి



ఉద్యవన శాఖ ఆధ్వర్యంలో జిల్లా కు మంజూరైనా రాయితీ పై స్పింకర్లు, డ్రిప్పు పరికరాల కోసం,ముందస్తుగా రైతులు మీసేవలో దరఖాస్తు చేసుకోవాలి.ఎంపిక చేసుకున్న కంపెనీ వారు ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

- ఎస్ మహేష్ , ఉద్యానవన శాఖ అధికారి ,ఇచ్చోడ మండలం




## పుష్ప2' తర్వాత
# అల్లు అర్జున్ ఎవరితోనో?

పుష్ప2' తర్వాత అల్లు అర్జున్ చేయబోయే సినిమాపై ఇంకా స్పష్టత రాలేదు. కథలు వినిపించారంటూ సందీప్‌రెడ్డి వంగా, అట్లీ, త్రివిక్రమ్.. ఇలా చాలా మంది పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. 'పుష్ప2' తర్వాత అల్లు అర్జున్ చేయబోయే సినిమాపై ఇంకా స్పష్టత రాలేదు. కథలు వినిపించారంటూ సందీప్‌రెడ్డి వంగా, అట్లీ, త్రివిక్రమ్.. ఇలా చాలా మంది పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. ఒకవైపు అల్లు అర్జున్ 'పుష్ప2'లో నటిస్తూనే, మరోవైపు ఆ తర్వాత సినిమా కోసం కథా చర్చలు కొనసాగిస్తున్నట్టు తెలుస్తోంది. 'పుష్ప 2' తర్వాత అందుకు దీటైన కథల్నే ఎంచుకునే ప్రయత్నాల్లో ఉన్నారాయన. ఇటీవలే మరో దర్శకుడు కలిసి అల్లు అర్జున్‌కి కథ వినిపించినట్టు తెలుస్తోంది. ఆయనే 'జైలర్' ఫేమ్... నెల్సన్. మరి ఈ కలయికలో సినిమా ఉంటుందా? అది 'పుష్ప 2' తర్వాతే ఉండొచ్చా? అనే విషయాలపై స్పష్టత రావల్సి ఉంది. అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ కూడా బన్నీ కోసం పురాణాలతో ముడిపడిన ఓ కథని సిద్ధం చేసినట్టు సమాచారం. మరి అల్లు అర్జున్ ఎవరి కథవైపు మొగ్గు చూపుతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# 'బచ్చలమల్లి' సినిమా నుండి 'మా ఊరి జాతరలో..




నరేష్, అమృత అయ్యర్ జంటగా నటించిన 'బచ్చలమల్లి' సినిమా నుండి 'మా ఊరి జాతరలో...' అనే పాట చరణాలు విడుదల చేశారు. సుబ్బు మంగాదేవి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాకి రాజేష్ దండా, బాలాజీ గుప్తలు నిర్మాతలు. నరేష్ కెరీర్ లో ఈ 'బచ్చలమల్లి' సినిమా ఒక మంచి సినిమా అవుతుందని ఆ చిత్ర నిర్వాహకులు అనుకుంటున్నారు. ఈమధ్యనే విడుదలైన ఈ సినిమా టీజర్ ఆసక్తికరంగా ఉండటమే కాకుండా, ఈ సినిమాలో నరేష్ పాత్ర వైవిధ్యంగా ఉంటుంది అని చెప్పకనే చెప్పారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ లో వున్న ఈ సినిమా త్వరలోనే విడుదల కానుంది. విశాల్ చంద్రశేఖర్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు, ఈ పాటని శ్రీమణి రచించగా, గౌర హరి, సింధూరి విశాల్ పాడారు




# సుదీప్ మ్యాక్స్ టీజర్ విడుదల

కన్నడ నటుడు కిచ్చా సుదీప్ నటించిన 'మ్యాక్స్' సినిమా నుండి టీజర్ విడుదలైంది. విజయ్ కార్తికేయ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకి అజనీష్ లోక్ నాథ్ సంగీతం అందించారు. సుదీప్ రెండు కత్తులను పట్టుకొని తనపైకి వచ్చిన వాళ్ళని నరకడానికి వెళుతూ ఉండటాన్ని ఎలివేట్ చేస్తూ చూపించారు. తెలుగు నటుడు సునీల్, వరలక్ష్మి శరత్ కుమార్ లు ఈ సినిమాలో ముఖ్య పాత్రలు పోషిస్తున్నట్టుగా ఈ టీజర్ చూస్తే అర్థం అవుతోంది. ఇదొక యాక్షన్ నేపథ్యంలో వచ్చే సినిమాగా అర్థం అవుతోంది.



# రాజ్‌తరణ్‌కు నోటీసులు

హీరో రాజ్ తరుణ్‌కు నార్సింగి పోలీసులు నోటీసులు జారీ చేశారు. ప్రియురాలు లావణ్య ఇచ్చిన ఫిర్యాదుపై రాజ్ తరుణ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణకు రావలసిందిగా తాఖీదులిచ్చారు. ఈనెల 18 లోపు తమ ఎదుట హాజరుకావాలని అందులో పేర్కొన్నారు. బీఎన్ఎస్ఎస్ 45 కింద రాజ్ తరుణ్‌కు నోటీసులు జారీ చేశారు. హీరో రాజ్‌తరుణ్, తాను పదకొండేండ్లుగా ప్రేమించుకుంటున్నామని, అనేకసార్లు శారీరకంగా కలిశామని లావణ్య పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు వదిలించుకునేందుకు బెదిరింపులకు పాల్పడుతున్నాడని పేర్కొంది. ఓ హీరోయిన్‌తో ప్రేమాయణం నడుపుతూ, తనను మోసం చేయాలని చూస్తున్నాడని వాపోయింది. రాజ్‌తరుణ్‌ను వదిలేయాలని లేకపోతే తనను చంపేస్తానంటూ, అతడి సోదరుడు ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడుతు న్నాడని వెల్లడించింది. గతంలో డ్రగ్స్ కేసులో తనను ఇరికించారని, రాజ్‌తరుణ్ కోసం తాను 45 రోజులపాటు జైలులో ఉన్నానని తెలిపింది. రాజ్‌తరుణ్ విచ్చలవిడిగా డ్రగ్స్‌కు అలవాటుపడి అమ్మాయిలతో పిచ్చిపిచ్చిగా వ్యవహరిస్తున్నారంటూ 4 పేజీల ఫిర్యాదును నార్సింగి పోలీసులకు అందజేసింది.దీంతో ఆయనపై పోలీసులు కేసు నమోదుచేశారు. ఏ 1 గా రాజ్ తరుణ్, ఏ2 గా మాల్వి మల్హోత్రా, ఏ3గా మయాంక్ మల్హోత్రాన్ని చేర్చుతూ నార్సింగ్ పోలీసులు ఇటీవల కేసు నమోదు చేశారు. ఐపీసీ 420, 493, 506 సెక్షన్ల కింద ముగ్గురిపైనా కేసు నమోదు అయ్యింది. ఈ నెల 13న లావణ్య ఆత్మహత్యాయత్నం చేసిన విషయం తెలిసిందే.

# ఆసక్తికరంగా కిరణ్ అబ్బవరం క టీజర్

కిరణ్ అబ్బవరం పుట్టినరోజు సందర్భంగా అతను నటించిన 'క' సినిమా టీజర్ విడుదలైంది. కిరణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేసిన సినిమా ఈ 'క'. దీనికి సుజీత్, సందీప్ ద్వయం దర్శకత్వం వహించారు, చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మాత. టీజర్ చూస్తే ఈ సినిమాలో విషయం వున్నట్టుగా కనపడుతోంది, అలాగే ఇది వైవిధ్యమైన కథతో వస్తున్నట్టుగా కూడా అర్థం అవుతోంది. సాయంత్రం 3గంటలకే చీకటి పడుతున్న కృష్ణగిరి అనే వూరిలో ఏమి జరుగుతోంది. ఆ వూరిలో జరుగుతున్న మిస్టరీ ఏంటి. సినిమాలో పోస్ట్ మేన్‌గా కనపడిన కిరణ్ అబ్బవరం చాలా కొత్తగా కనపడుతున్నాడు. అతను ఇంతకు ముందు చేసిన సినిమాలకి ఈ సినిమాలో చేసిన పాత్రకి చాలా వైవిధ్యం కనపడుతోంది. పోస్ట్ మేన్ ఎందుకు ఇతరులకి వచ్చే ఉత్తరాలు చదువుతున్నారు, ఎవరు అతను, ఆ వూరు ఏదైనా పనిపైన వచ్చాడా? చాలా ఆసక్తికరంగా వున్న 'క' టీజర్. త్వరలోనే విడుదల కానున్న ఈ సినిమా తెలుగుతో పాటు, కన్నడ, మలయాళం, తమిళం, హిందీ భాషల్లో కూడా విడుదలవుతోంది.






# డార్లింగ్ ప్రీ రిలీజ్ ఈవెంట్

ప్రియదర్శి, నభా నటేష్ జంటగా నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'మూవీకి అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. నేచురల్ స్టార్ నాని అతిథిగా హాజరైన ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. నాని మాట్లాడుతూ 'డార్లింగ్ టీజర్, ట్రైలర్ చాలా ఎంటర్ టైనింగ్ గా వున్నాయి. ఈ మధ్య యాక్షన్ సినిమాలు ఎక్కువైపోయి కామెడీ, లవ్ స్టొరీలని మిస్ అవుతున్నాం. లాస్ట్ ఇయర్ లవ్ స్టొరీ, ఎమోషన్ కలిపి హాయ్ నాన్నతో వచ్చాను. ఈ ఏడాది దర్శి లవ్ స్టొరీ, కామెడీ కలిపి డార్లింగ్ తో వస్తున్నారు. ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ కావాలి. కామెడీ, ఎమోషన్, లవ్, యాక్షన్..ఇలా అన్నీ జోనర్ సినిమాలు రావాలి. దర్శి లాంటి ట్యాలెంటెడ్ యాక్టర్ అలాంటి డిఫరెంట్ స్జబెక్ట్స్ సెలెక్ట్ చేసుకోవడం చాలా హ్యాపీగా వుంది. స్ప్లిట్ పర్సనాలిటీ కాన్సెప్ట్ అదిరిపోయింది. లేడి అపరిచితుడు. ఇలాంటి కాన్సెప్ట్ తో సరిగ్గా చేస్తే ఎంత లాఫ్టర్ జనరేట్ చేయొచ్చో వూహించగలను. ట్రైలర్ చూస్తుంటే పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ అనిపిస్తుంది. ఇది అద్భుతంగా వుండాలని కోరుకుంటున్నాను. దర్శి అంటే నాకు చాలా ఇష్టం. హాయ్ నాన్న గోవా షూటింగ్ లో ఓ రోజు సరదాగా బయటికి వెళ్లాం. సరదాగా కబుర్లు చెప్పకున్నాం. తను చేసే నటన, పాత్రలు ఇష్టం. ఈ డికేడ్ లోనే నాకు మోస్ట్ ఫేవరేట్ ఫిల్మ్ బలగం. బలగం హీరో ఫ్యాన్ గా ఈ ఈవెంట్ కి వచ్చాను. డార్లింగ్ కూడా దర్శి కెరీర్ లో ఒక మైల్ స్టోన్ అవ్వాలని కోరుకుంటున్నాను. డార్లింగ్ టీం అందరికీ ఆల్ ది బెస్ట్' తెలిపారు. ప్రియదర్శి మాట్లాడుతూ 'చిన్నప్పడు చిరంజీవి గారిని చూసి యాక్టర్ కావాలని ఇన్స్పిరేషన్ అయితే ఇప్పుడు నాని అన్న ఇన్స్పిరేషన్. ఎలాంటి బ్యాగ్ గ్రౌండ్ లేకుండా సినిమాల్లోకి రావాలనుకునే ఇప్పటి జనరేషన్ కి నాని ఇన్స్పిరేషన్. కల్కి సినిమాలా ఆలోచిస్తే నాని అన్న రధం నడిపే కృష్ణుడైతే ఆ దారిలో వెళ్ళే అర్జునుడిలా, నానిని ఫాలో అవుతున్నా. ఇంత ఇన్స్పిరేషన్ ఇస్తున్నందుకు థాంక్ యూ. డార్లింగ్ తో తెలుగు సినిమా అశ్విన్‌ని అడాప్ట్ చేసుకుంటుంది. నభా తీసుకొచ్చిన స్పిరిట్ ట్యాలెంట్ రాఘవ క్యారెక్టర్ ని మోటివేట్ చేసింది. తను రెండేళ్ళ తర్వాత ఒక ఫ్లేమ్ లా తిరిగొచ్చారు. ఇక నుంచి తిరుగుండదు. ప్రేక్షకుడు ఇచ్చిన టైమ్ కి వాల్యూ యాడ్ చేయాలని అనుకుంటా. ఒక మంచి సినిమా మీకు మళ్ళీ తిరిగివ్వాలి. మీరు మాకిస్తున్న ప్రేమని రెండితలు తిరిగివ్వాలని నేను అనుకుంటున్నాను' అన్నారు. డైరెక్టర్ అశ్విన్ రామ్ మాట్లాడుతూ 'కొత్త దర్శకులకు కొత్త కథలు రాసుకునే స్ఫూర్తిని నమ్మకాన్ని ఇచ్చే హీరో నాని గారు. మా ప్రొడ్యూసర్స్ నిరంజన్ గారు, చైతన్య గారు కంటెంట్ ని బలంగా నమ్మారు. చాలా సపోర్ట్ చేశారు. డార్లింగ్ నాకు చాలా స్పెషల్ ఫిలిం. దర్శి సపోర్ట్ మర్చిపోలేను. కంటెంట్ ని చాలా స్టాం÷-రగ్ గా నమ్మారు. డార్లింగ్ లో కొత్త నభాని చూస్తారు' అన్నారు. నభా నటేష్ మాట్లాడుతూ 'డార్లింగ్ సినిమా నాకు ఓ ఎమోషన్. ఇందులో నా డ్రీం రోల్ చేశాను. అశ్విన్ అద్భుతమైన స్క్రిప్ట్ రాశారు. ఇంకా గొప్పగా తీశారు. జూలై 19న డార్లింగ్ మ్యాజిక్ చూస్తారు. దర్శితో నటించడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్ అన్నారు. యాక్టర్ అభినవ్ గోమఠం మాట్లాడుతూ.. డార్లింగ్ టీజర్ ట్రైలర్ ప్రామెసింగ్ గా వున్నాయి. వివేక్ సాగర్ సూపర్ మ్యూజిక్ ఇచ్చారు. అశ్విన్ ఆల్ ది బెస్ట్. తను చాలా కమర్షియల్ గా సినిమా చేశాడు. దర్శి హార్డ్ వర్క్ రిజల్ట్ దొరుకుతుంది. నభా క్యారెక్టర్ చాలా బావుంది. సక్సెస్‌ని డార్లింగ్ కంటిన్యూ చేస్తుంది' అన్నారు.



# నేడు తొలి ఏకాదశి

**ఉపవాస దీక్షకు మంచిది**

**యాదగిరిగుట్ట, ప్రజానావ:** తొలి ఏకాదశి పండుగకు చాలా ప్రాధాన్యత ఉంది. ఈరోజు స్వామి వారిని పూజిస్తే కోరుకున్న కోరికలు నెరవేరుతాయని పురాణోక్తి. ముఖ్యంగా ఈ ఏకాదశిని దేవశయని ఏకాదశి అని కూడా పిలుస్తారు. ఆషాఢ మాసంలోని శుక్ల పక్షంలోని 11వ రోజున తొలి ఏకాదశిని జరుపుకుంటారు. ఈరోజు విష్ణువును పూజించడం ఆనవాయితీగా వస్తోంది. హిందూ గ్రంథాల ప్రకారం విష్ణుమూర్తి క్షీర సాగరంలో విశ్రాంతి తీసుకోవడానికి వెళ్లే 4 నెలల కాలాన్ని చాతుర్మాసం అంటారు. ఈ సమయంలో ఎలాంటి శుభకార్యాలు చేయరు. దృక్ పంచాంగం ప్రకారం దేవశయని ఏకాదశి వ్రతాన్ని ఈ ఏడాది జులై 17 బుధవారం రోజు ఆచరిస్తారు. దేవశయని ఏకాదశి రోజున మనం కొన్ని పనులు చేయకూడదని అంటారు. ఏకాదశి రోజున భక్తులు ఉపవాసం పాటించాలి. విష్ణువుకు ప్రార్థనలు చేయాలి. ఇలా చేయడం వల్ల మీకు విష్ణుమూర్తి అనుగ్రహమే కాకుండా లక్ష్మీదేవి అనుగ్రహం కూడా లభిస్తుంది. విష్ణుమూర్తికి ఇష్టమైన వాటిల్లో తులసీ ఆకులు ఒకటి. తులసీ దళం సమర్పించకుండా విష్ణుపూజ అసంపూర్ణం అని నమ్ముతారు. కాబట్టి శ్రీమహా విష్ణు దర్శనానికి వెళ్లినా, పూజ చేసిన కచ్చితంగా తులసీ ఆకులు వాడాల్సిందే. తొలి ఏకాదశి రోజు ఆహారం అస్సలే తీసుకోవద్దు. అంటే బియ్యంతో తయారు చేసిన ఎలాంటి పదార్థాన్ని తినకూడదని పండితులు చెబుతున్నారు. ఉపవాసం ఉండలేని వారు పాలు, పండ్లు తీసుకోవచ్చని పురాణాలు చెబుతున్నాయి. మాంసం, ఉల్లి, వెల్లుల్లి వంటి వాటిని ముట్టుకోకూడదు. ఎందుకంటే ఈ విషయాలు మనసులో ప్రతికూల ఆలోచనలకు దారి తీస్తాయి. తొలి ఏకాదశి రోజు ఉపవాసం ఉన్నా లేకున్నా, పూజ చేసినా చేయక పోయినా... దానం మాత్రం చేయాల్సిందే. బియ్యం, బట్టలు, డబ్బులు, నీళ్లు ఇలా ఏదైనా దానం చేయవచ్చు. ఎందుకంటే దేవశయని ఏకాదశి రోజున ఇలాంటి పనులు చేస్తే గొప్ప పుణ్యఫలం లభిస్తుందని నమ్ముతారు. తొలి ఏకాదశి వ్రతం రోజున ఓ వ్యక్తి బ్రహ్మచర్యం పాటించాలి. భక్తులు తమ శరీరం, మనస్సుపై నియంత్రణ ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఈరోజును మీరు విష్ణు మంత్రాలను పటిస్తూ.. రోజంతా గడవడం వల్ల చాలా మంచి జరుగుతుంది. తొలి ఏకాదశి రోజున భక్తులు ఉపవాసం పాటిస్తున్నందున అన్నం తినకూడదు. అంటే ఉపవాసం ఉండాలని అర్థం. పండ్లు, ఫలాలు, తాగితే ఏం కాదు. కాబట్టి ఆహారానికి మాత్రమే దూరంగా ఉంటే మంచిది. ఏకాదశి రోజున విష్ణు మంత్రాలను పఠించడానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. మనం పఠించే విష్ణు మంత్రం మీకు ఏకాదశి ఫలాలను అనుగ్రహిస్తుంది. ఇలా చేయడం వల్ల మంచి జరుగుతుంది. విష్ణు ఆరాధన చేసుకొని పుణ్యంతో పాటు మోక్షం పొందవచ్చని పురణాలు సూచిస్తున్నాయి.

# గిరి ప్రదక్షిణం కోసం ప్రత్యేక బస్సు

**ఇసిఐఎల్ నుంచి అరుణాచలానికి 19న ఆర్టీసీ సర్వీస్**

**హైదరాబాద్, ప్రజానావ:** పవిత్ర పుణ్యక్షేత్రమైన అరుణాచలంకు ఈసీఐఎల్ కుషాయిగూడ నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సు నడపనున్నట్లు కుషాయిగూడ డిపో మేనేజర్ పి.చంద్రకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19న సాయంత్రం 7గంటలకు ఈ బస్సు ఈసీఐఎల్ నుంచి బయలుదేరి నాగారం, నేరేడ్‌మెట్, మల్కాజిగిరి, తార్నాక, ఎంజీబీఎస్ మీదుగా కాణిపాకం, గోల్డెన్‌టెంపుల్ దర్శనం అనంతరం పౌర్ణమి రోజున 21న ఉదయం అరుణాచలం చేరుకుని భక్తుల గిరిప్రదక్షిణం పూర్తిచేసుకుని అదే రోజు సాయంత్రం అక్కడి నుంచి తిరిగి బయలుదేరి, 22న ఉదయం బస్సు ఈసీఐఎల్ కు చేరుకుంటుందని డీఎం తెలిపారు. ప్రత్యేక బస్సులో ఒకొక్కరికి (పిల్లలు/పెద్దలు)టికెట్ ధర రూ.3790లుగా నిర్ణయించారని పేర్కొన్నారు. దర్శనం, భోజనం, వసతి ఖర్చులు ప్రయాణికులే భరించుకోవాలని తెలిపారు. ఆసక్తిగల ప్రయాణీకులు టికెట్స్ బుకింగ్ కోసం ఆన్‌లైన్‌లో గానీ, ఈసీఐఎల్ బస్‌టర్మినల్, నేరేడ్‌మెట్, నాగారం, మల్కాజిగిరిలోని ఏటీబీ ఏజెంట్ కౌంటర్‌లలో సంప్రదించి టికెట్ బుక్ చేసుకోవాలన్నారు.



# ఉగ్రదాడిలో నలుగురు సైనికుల వీరమరణం

**ఉగ్రవాదుల ఏరివేతకు ఆర్మీకి పూర్తి స్వేచ్ఛ: రాజ్‌నాథ్**

**శ్రీనగర్:** జమ్మూ-కాశ్మీర్‌లోని దోడాలో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు భారత ఆర్మీ సైనికులు వీరమరణం పొందిన నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రంగంలోకి దిగారు. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేదీతో మాట్లాడారు. నలుగురు సైనికులు అమరులు అయిన నేపథ్యంలో ఎలాంటి చర్యలైనా తీసుకునేందుకు స్వేచ్ఛ ఇస్తున్నట్టు ఆర్మీ చీఫ్‌కు రక్షణమంత్రి చెప్పారు. ఇక ఎన్‌కౌంటర్‌కు సంబంధించి దోడాలో పరిస్థితులు, కొనసాగుతున్న ఆపరేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. కాశ్మీర్‌లోని దోడా జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున సాయుధ ఉగ్రవాదులతో భారత ఆర్మీ, జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక పోలీసు బలగాలు సంయుక్తంగా ఎన్‌కౌంటర్ ఆపరేషన్ చేశారు. అయితే ఈ ఆపరేషన్‌లో ఒక అధికారితో సహా నలుగురు సైనికులు అసువులు బాశారు. పలువురికి గాయాలు అయినట్టు ఆర్మీ వర్గాలు తెలిపాయి. రాత్రి 9 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ మొదలైంది. అయితే ఉగ్రవాదులు దొంగదెబ్బ తీయడంతో నలుగురు జవాన్లు కోల్పోవాల్సి వచ్చిందని తెలుస్తోంది. జమ్మూ ప్రాంతంలో ఇటీవల జరిగి రెండో అతిపెద్ద దాడి ఇదేనని అధికారులు చెబుతున్నారు.

గతవారం కథు వాలో ఐదుగురు సైనికులు మరణించారని, ఆ తర్వాత ఇదే అతిపెద్ద ఎన్‌కౌంటర్ అని చెప్పా రు. కాగా జమ్మూ ప్రాంతంలో తీవ్రవాదాన్ని నిర్మూలించేందుకు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను పూర్తి స్థాయిలో చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ గత నెలలో ఆర్మీని కోరారు. దీంతో బలగాలు రంగంలోకి దిగి జల్లెడ పడుతూ ఉగ్రమూకలను ఏరివేస్తున్నాయి.

# నగరానికి డెంగీ..!




**అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక**

**హైదరాబాద్, ప్రజానావ:** నగర ప్రజల్లో డెంగ్యూ గుబులు రేపుతోంది. ఈ జ్వరాలే చికున్‌గున్యాకు దారి తీస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ట్రాపికల్ ఫీవర్ ప్యానెల్ పరీక్షల్లో ఇది నిర్ధారణ అయ్యిందని అంటున్నారు. ఇటీవల అధికంగా జ్వరం, కీళ్లనొప్పులు ఉన్న రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, వారిలో పలువురికి చికున్‌గున్యా ఉన్నట్లు తేలింది. దీంతో పలువురు కీళ్ల నొప్పుడు, కండరాల నొప్పులతో ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఏడిస్ ఈజిప్టి దోమ రెండు రకాల వ్యాధులకు కారణమవుతోంది. ఈ దోమ కాటుతో డెంగ్యూ జ్వరం వస్తుందని అందరికీ తెలిసిందే. అయితే, ఈ వ్యాధి లక్షణాలు ముదిరి చికెన్ గున్యాగా మారుతోంది. అకస్మాత్తుగా జ్వరం రావడం, తలనొప్పి, కళ్ల కింద వాపు, చర్మంపై రాషెస్ ఏర్పడటం డెంగ్యూ ఫివర్ లక్షణాలు. విపరీతమైన జ్వరం, కడుపునొప్పి, తరచూ వాంతులు రావడం, ముక్కు నుంచి రక్తం కారడం, తీవ్రమైన అలసట, ప్లేట్‌లెట్స్ కౌంట్ తగ్గడం వంటివి చికున్‌గున్యా లక్షణాలు. అయితే, డెంగ్యూ సోకిన చాలా మందిలో ఆ వ్యాధిని ఎదుర్కొనేందుకు అవసరమైన రోగనిరోధక శక్తిని పెంపొందించే యాంటీబాడీలు ఉంటాయని నల్లకుంటలోని ఫీవర్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. కానీ, చికున్ గున్యా వైరస్‌ను ఎదుర్కొనేంతగా శరీరంలో యాంటీబాడీలు ఉండవని అంటున్నారు. అటువంటి వారు ఏడిస్ ఈజిప్టి దోమ కాటుతో చికున్ గున్యాకు గురయ్యే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. జ్వరంతో పలువురికి డెంగ్యూ పరీక్షలో నెగెటివ్ గా వస్తున్నప్పటికీ.. ఇతర లక్షణాలు ఉన్నట్లైతే చికున్‌గున్యాగా నిర్ధారించి చికిత్సలు అంది స్తున్నట్లు వివరించారు. నగరంలో గత పక్షం రోజులుగా ప్రతిరోజూ 3 నుంచి -4 చికున్ గున్యా కేసులు నమోద వుతున్నాయని పేర్కొన్నారు. చికున్‌గున్యా సోకిన వారికి భవిష్యత్తులో దీర్ఘకాలిక అర్థ రైటిస్ వచ్చే ప్రమాదం ఉందని అభిప్రాయ పడుతున్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో కాలనీలు, బస్తీల్లో దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్‌చర్యలను జీహెచ్‌ఎంసీ ముమ్మరం చేయాలని, ప్రజలు సైతం పరిసరాల్లో నీరు నిల్వకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు. ఆలస్యం చేయకుండా దోమల నివారణకు పూనుకోవాల్సి ఉంది. అలాగే డెంగ్యూ, చికెన్ గున్యాలకు చికిత్స తీసుకోవాలి.

# రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్ష అభ్యర్థిగా జేమ్స్ డేవిడ్ వాన్స్

**అధికారికంగా ప్రకటించిన అధ్యక్ష అబ్యర్థి ట్రంప్**

**వాన్స్ భార్య ఉషా చిలుకూరి.. ఎపి మూలాలున్న వ్యక్తి**




**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్‌లో జరగనున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధ్యక్ష అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ పేరును రిపబ్లికన్ పార్టీ అధికారికంగా ఖరారు చేసింది. మిల్వాకీలో సోమవారం జరిగిన సదస్సులో ట్రంప్‌కు నామినేషన్‌ను కూడా అందజేసింది. దీంతో ట్రంప్ తన ఉపాధ్యక్ష అభ్యర్థిగా అత్యంత విధేయుడైన జేమ్స్ డేవిడ్ వాన్స్ పేరును ప్రకటించారు. కాగా డేవిడ్ వాన్స్ భార్య భారతీయ-అమెరికన్. ఆమె పేరు ఉషా చిలుకూరి వాన్స్. ఆమె మూలాలు మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నాయి. ఆమె తల్లిదండ్రులు భారతీయ వలసదారులుగా శాన్ ఫ్రాన్సిస్కోలో స్థిరపడ్డారు. ఉషా 1986లో పుట్టారు. ఆమె ఉన్నత విద్య అభ్యసించారు. ప్రస్తుతం శాన్ ఫ్రాన్సిస్కోలోని ఒక ప్రతిష్టాత్మక సంస్థలో కార్పొరేట్ న్యాయవాదిగా పనిచేస్తున్నారు. న్యూయార్క్ టైమ్స్ ప్రకారం.. ఆమె యేల్ విశ్వవిద్యాలయం నుంచి హిస్టరీలో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని పొందారు. ఉషా వాన్స్ వృత్తిపరంగా కూడా మంచి ట్రాక్ రికార్డును కలిగివున్నారు. న్యాయవాదిగా నామినేట్ అవ్వడానికి ముందు ఆమె సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జాన్ రాబర్ట్స్, బ్రెట్ కవనాగ్ వద్ద సహాయకురాలిగా పనిచేశారు. అంతే కాదు యేల్ జర్నల్ ఆఫ్ లా అండ్ టెక్నాలజీకి మేనేజింగ్ ఎడిటర్‌గా, ది యేల్ లా జర్నల్ ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ఎడిటర్‌గా కూడా పని చేశారు. ఆమె తర్వాత ముంగెర్, టోల్లెస్, ఓల్సన్ సంస్థలకు కార్పొరేట్ న్యాయవాదిగా పనిచేశారు. యేల్ యూనివర్సిటీలో నాలుగేళ్లపాటు పాఠ్యేతర కార్యకలాపాలు నిర్వహించిన తర్వాత కేంబ్రిడ్జ్ నుంచి ఉషా చిలుకూరికి గేట్స్ ఫెలోషిప్ దక్కింది. దీంతో ఆమె తన అధ్యయనాలను కొనసాగించారు. కేంబ్రిడ్జ్‌లో వామపక్ష, ఉదారవాద బృందాలతో కలిసి పనిచేశారు. 2014లో డెమొక్రాట్ పార్టీ సభ్యురాలిగా ఆమె రిజిస్టర్ అయ్యారు. కాగా యేల్ లా స్కూల్‌లో స్కాలర్‌షిప్ పొందిన జేమ్స్ డేవిడ్ వాన్స్‌తో ఉషా చిలుకూరికి పరిచయం అయ్యింది. ఒకరినొకరు ఇష్టపడడంతో 2014లో ఈ జంట కెంటుకీలో పెళ్లి చేసుకున్నారు. ఒక హిందూ పూజారి ప్రత్యేక నిర్వహించిన వేడుకలో ఇద్దరూ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఉషా వాన్స్ తన భర్త జేమ్స్ డేవిడ్ జాతీయ స్థాయి నాయకుడిగా ఎదగడంలో కీలక పాత్ర పోషించారు. అమెరికా గ్రామీణంలో దిగజారుతున్న పరిస్థితులపై ఆయన ఆలోచనలకు ఒక రూపం తీసుకొచ్చి 'హిల్‌బిల్లీ ఎలిజీ' పేరిట బుక్‌గా రూపాంతరం చెందించారు. ట్రంప్ కుటుంబానికి వాన్స్ ఎలా దగ్గరయ్యారు వంటి ఆసక్తికరమైన విషయాలను ఇందులో పొందుపరిచారు. 2016లో ఈ బుక్ అమెరికాలో అత్యధికంగా అమ్ముడు-పోయిన పుస్తకాల్లో ఒకటిగా నిలిచింది. గ్రామీణ అమెరికా ప్రజలు ట్రంప్‌ను ఏవిధంగా అధికారంలోకి తీసుకొచ్చారో ఈ బుక్‌లో వివరించారు. ఇక ఒహియో సెనేట్ సీటులో గెలుపు కోసం డేవిడ్ వాన్స్ ప్రయత్నిస్తున్నప్పుడు కూడా ఆమె తనవంతు సహకారం అందించారు. జేమ్స్ డేవిడ్ వాన్స్-ఉషా చిలుకూరి వాన్స్ దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారి పేర్లు ఇవాన్( 6), వివేక్(4), మిరాబెల్(2). రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్ష అభ్యర్థిగా తన భర్త ఎంపికైన నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ.. మా జీవితాల్లో ఏ మార్పు రావాలని కోరుకోవడం లేదు. కానీ జేమ్స్‌పై నాకు నమ్మకం ఉంది. అతనంటే నాకు చాలా ప్రేమ. జీవితంలో ఏం జరుగుతుందో వేచిచూద్దాం' అని ఒక ఇంటర్వ్యూలో ఆమె చెప్పారు. మరో ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. 'నేను మతపరమైన కుటుంబంలో పుట్టి పెరిగాను. నా తల్లిదండ్రులు హిందువులు. హిందుమతం వారిని మంచి తల్లిదండ్రులను చాలా మంచి వ్యక్తులుగా మార్చింది. అది చూస్తూ నేను పెరిగాను. జేమ్స్ వాన్స్ దేని కోసం ఆరాటపడుతున్నాడో నాకు. అది అతనికి సరైనదనిపించింది' అని ఆమె చెప్పారు. కాగా అమెరికా రాజకీయ వ్యవస్థలో భారతీయుల ప్రాబల్యం, మన సంస్కృతికి అక్కడి రాజకీయ నాయకులు ఇస్తున్న ప్రాధాన్యత ఎంతో తెలియజేస్తోంది. ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఒహాయో సెనేటర్ జె.డి.వాన్స్ పేరును ట్రంప్ ప్రకటించారు. మిడిల్‌టన్‌లో జన్మించిన జె.డి.వాన్స్ మెరైన్ విభాగంలో అమెరికాకు సేవలందించారు. కఠినమైన ఆర్థిక పరిస్థితుల మధ్య పెరిగారు. వాన్స్ తండ్రి చిన్నప్పుడే వారిని వదిలి వెళ్లిపోయారు. తల్లి మాదకద్రవ్యాలకు బానిసయ్యారు. దీంతో వాన్స్ తాతయ్య దగ్గర పెరిగారు. ఒహాయో స్టేట్ యూనివర్సిటీ, యేల్ లా విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రుడయ్యారు. యేల్ లా జర్నల్‌కు సంపాదకుడిగా ఉన్నారు. ఆయన రచించిన 'హిల్‌బిల్లీ ఎలెజీ' పుస్తకం అత్యధికంగా అమ్ముడు కావడంతో పాటు సినిమాగా రూపొందింది. సాంకేతికత, ఆర్థిక రంగాల్లో ఆయన విజయవంతమైన వ్యాపారవేత్త కూడా. 39 ఏళ్ల వాన్స్ 2022లో అమెరికా సెనేట్‌కు ఎన్నికయ్యారు. మొదట్లో ట్రంప్ విధానాలను విమర్శిస్తూ వచ్చి చివరకు విధేయుడిగా మారారు. యేల్ లా స్కూల్‌లోనే ఉషా, జె.డి.వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. 2014లో కెంటకీలో వారు వివాహం చేసుకున్నారు. ప్రత్యేకంగా హిందూ సంప్రదాయంలోనూ పెళ్లి చేసుకోవడం విశేషం.

# బంగారం బాండ్ల ద్వారా ఆదాయం

**రక్షణతో పాటు ఆదాయంపై దృష్టి**

**హైదరాబాద్, ప్రజానావ:** దేవుడికి కానుకల రూపంలో వచ్చిన బంగారం బాండ్లుగా మార్చడం ద్వారా రక్షణతో పాటు, ఆదాయాన్ని సమకేర్చుకోవాలని దేవాదాయశాక చోయిస్తోంది. దశల వారీగా మరింత బంగారాన్ని బాండ్లలోకి మార్చాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కసరత్తు చేస్తోంది. భక్తుల నుంచి కానుకల రూపంలో వచ్చిన బంగారం, వెండిని కడ్డీలుగా మార్చి ఎప్పటికప్పుడు ఆ శాఖ బ్యాంకు లాకర్లలో నిల్వ చేస్తోంది. రిజర్వ్ బ్యాంకు తీసుకువచ్చిన గోల్డ్ బాండ్ల పథకంలోకి మార్చటం ద్వారా భద్రతాపరమైన భరోసాతో పాటు వడ్డీ రూపంలో దేవాలయాలకు అదనపు ఆదాయం సమకూరనుంది. రాష్ట్రంలోని అన్ని ప్రధాన ఆలయాల్లో బంగారం, వెండి నిల్వలు ఏటేటా పెరుగుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 825 కిలోల బంగారం నిల్వలు ఉన్నట్లు ఆ శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వీటిలో ఆభరణాలు మినహా ఎక్కువ భాగాన్ని రిజర్వ్ బ్యాంకుకు చెందిన మింట్ కాంపౌండ్‌లో కరిగించి, ముద్దలుగా నిల్వచేస్తున్నారు. విడిగా ఉన్న బంగారాన్ని బాండ్లుగా మారుస్తున్నారు. ఇప్పటి వరకు 124 కిలోల బంగారాన్ని బ్యాంకుల్లో బాండ్లుగా భద్రపరిచినట్లు సమాచారం. త్వరలో మరింత బంగారాన్ని బాండ్లుగా మార్చేందుకు కసరత్తు చేస్తున్నారు. వెండి బాండ్లు లేకపోవటంతో ముద్దలుగా చేయించి భద్రం చేస్తున్నారు. ఆలయాల అభివృద్ధి పనులకు, ఆలయ తీర్థకైంకర్యాలకు అవసరమైన వస్తువులను తయారు చేయించేందుకు వెండి ఉపయోగిస్తున్నట్లు ఓ అధికారి వివరించారు. కొన్నిచోట్ల మాత్రం దేవుడికి వచ్చిన కానుకలను ఒకటి, అయిదు, పది గ్రాముల డాలర్లుగా మార్చి ఆలయాల్లోనే విక్రయిస్తున్నారు. ఇటీవలే ఆ ప్రయోగానికి దేవాదాయ శాఖ శ్రీకారం చుట్టింది.



# అంగన్‌వాడీలకు పదవీవిరమణ ప్రయోజనం

- టీచర్‌కు రెండు లక్షలు, సహాయకులకు రూ. లక్ష
- మంత్రి సీతక్క ప్రకటన

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ ప్రభుత్వం అంగన్ టీచర్లు, హెల్పర్లకు గుడ్ న్యూస్ చెప్పింది. పదవీ విరమణ పొందే అంగన్వాడీ టీచర్‌కు రెండు లక్షలు, సహాయకులకు రూ. లక్ష చొప్పున రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని ప్రకటించింది. ఈ మేరకు రహమత్ నగర్‌లో జరిగిన అమ్మమాట - అంగన్ వాడీ బాట కార్యక్రమంలో మంత్రి సీతక్క ప్రకటించారు. రెండు మూడు రోజుల్లో జీవో ఇస్తామని చెప్పారు. అంగన్ వాడీ సిబ్బందికి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామన్నారు. జీవో 10 రద్దు చేయాలని, తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లు, గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. జూలై 15న సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్‌ఎమ్మెల్యేల ముట్టడికి యత్నించారు అంగన్ వాడీలు. ఈ క్రమంలో ప్రభుత్వం నుంచి ప్రకటన రావడంతో అంగన్ వాడీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

# ఒత్తిడిని జయించడంతోనే ప్రపంచకప్ దక్కింది

## టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ



**ముంబై:** సౌతాఫ్రికాతో జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్ తన కెరీర్‌లో చిరకాలం తీపి జ్ఞాపకంగా మిగిలిపోతుందని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పేర్కొన్నాడు. ఫైనల్లో చివరి ఐదు ఓవర్లలో తీవ్ర ఒత్తిడిని సయితం తట్టుకుని మ్యాచ్‌ను సొంతం చేసుకోవడం ఎప్పటికీ గుర్తుండిపోయే అంశమన్నాడు. 15 ఓవర్లు ముగిసే సమయానికి మ్యాచ్ పూర్తిగా సౌతాఫ్రికా చేతిలోకి వెళ్లిపోయిందన్నాడు. 14 ఓవర్లలో సఫారీ బ్యాటర్ క్లాసెన్ దూకుడుగా ఆడడంతో తమ నుంచి మ్యాచ్ జారిపోయినట్టేనని కనిపించిందన్నాడు. టీ20 వంటి ఫార్మాట్‌లో 30 బంతుల్లో 30 పరుగులు చేయడం చాలా తేలికైన అంశమన్నాడు. ఇక క్లాసెన్ వంటి హార్డ్ హిట్టర్ క్రీజులో ఉంటే ప్రత్యర్థి జట్టు మ్యాచ్‌పై ఆశలు వదులు కోవాల్సిందేనన్నాడు. అయితే తాను మాత్రం ఆటగాళ్లకు ఒకటే చెప్పానని, ఒత్తిడి దరి చేరకుండా ముందుకు సాగాలని సూచించానన్నాడు. ఇక సహచరులు సయితం తనకు అండగా నిలిచారన్నాడు. ఒత్తిడిని తట్టుకుని ముందుకు సాగారన్నాడు. వారి అసాధారణ ప్రతిభ వల్లే ఒత్తిడిని జయించి తాము విశ్వవిజేతగా నిలిచామని రోహిత్ వివరించాడు. ఈ విజయం తమకు చిరస్మరణీయమని పేర్కొన్నాడు. ప్రపంచకప్ వంటి మెగా టోర్నమెంట్‌లో ఒత్తిడిని సయంతం తట్టుకుని ట్రోఫీని ముద్దాడడం తన కెరీర్‌లోనే చాలా కీలకమని రోహిత్ అభిప్రాయపడ్డాడు. సమష్టిగా పోరాడడం వల్లే తమకు విజయం సాధ్యమైందన్నాడు. దీనికి ప్రతి ఆటగాడికి తాను సదా రుణపడి ఉంటానని రోహిత్ స్పష్టం చేశాడు.

# ఆ ఇద్దరే కీలకం

## మాజీ బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్



**న్యూఢిల్లీ:** రానున్న రోజుల్లో టీమిండియాలో చాలా మంది యువ ఆటగాళ్లకు చోటు దక్కే అవకాశాలు అధికంగా ఉన్నాయని మాజీ బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ పేర్కొన్నాడు. ప్రస్తుతం టీమిండియాలో సీనియర్లుగా ఉన్న విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు త్వరలోనే క్రికెట్‌కు వీడ్కోలు పలికినా ఆశ్చర్యం లేదన్నాడు. ఈ దిగ్గజాల లోటును భర్తీ చేయడం అనుకున్నంత తేలికకాదన్నాడు. భారత క్రికెట్‌పై కోహ్లి, రోహిత్‌లు తమదైన ముద్ర వేశారన్నాడు. కోహ్లి మూడు ఫార్మాట్‌లలోనూ జట్టుకు అండగా నిలిచాడన్నాడు. అతనికి సాటి వచ్చే క్రికెటర్ ఎవరూలేరనడంలో ఎలాంటి సందేహం లేదన్నాడు. ఇక రోహిత్ కూడా పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అసాధారణ ఆటగాడిగా ఎదిగాడన్నాడు. ఈ ఫార్మాట్‌లో అతను సాధించిన రికార్డులే దీనికి నిదర్శనమన్నాడు. ఇప్పుడున్న పరిస్థితుల్లో రోహిత్, కోహ్లిలు ఒకటి రెండు సంవత్సరాలు మాత్రమే క్రికెట్‌లో కొనసాగే అవకాశం ఉందన్నాడు. వీరు క్రికెట్ నుంచి తప్పుకునే నాటికి యువ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్‌లు టీమిండియాలో కీలక ఆటగాళ్లుగా ఎదగడం ఖాయమని రాథోడ్ జోస్యం చెప్పాడు. ఇద్దరిలో అపార నైపుణ్యం దాగివుందన్నాడు. మూడు ఫార్మాట్‌లలోనూ ఈ ఇద్దరు టీమిండియాకు కీలకంగా మారుతారన్నాడు. రోహిత్, కోహ్లిల మాదిరిగానే వీరు కూడా భారత క్రికెట్‌పై తమదైన ముద్ర వేయడం ఖాయమన్నాడు.

# దేశవాళీలో ఆడాల్సిందే..

- నిర్లక్షం చూపే క్రికెటర్లపై కఠిన చర్యలు
- టెస్టు ఆటగాళ్లకు స్పష్టం చేసిన బీసీసీఐ
- స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, కోహ్లి, బుమ్రాలకు మినహాయింపు



**ముంబై:** టెస్టు క్రికెట్ టీమ్‌లో రెగ్యులర్ సభ్యులుగా ఉన్న క్రికెటర్లందరూ తప్పక దేశవాళీ క్రికెట్ ఆడాల్సిందేనని భారత క్రికెట్ బోర్డు ( బీసీసీఐ) స్పష్టం చేసింది. ఆగస్టులో జరిగే ప్రతిష్ఠాత్మకమైన దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌కు టెస్టు జట్టు సభ్యులందరూ అందుబాటులో ఉండాలని బోర్డు సూచించింది. దేశవాళీ క్రికెట్‌పై నిర్లక్షం చూపే క్రికెటర్లపై కఠిన చర్యలకు సయితం వెనుకాడబోమని బోర్డు తేల్చి చెప్పింది. ఈ మేరకు బీసీసీఐ పెద్దలు క్రికెటర్లందరికీ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్టు జాతీయ మీడియాలో కథనాలు కూడా వచ్చాయి. తాజాగా బీసీసీఐ కార్యదర్శి జైషా కూడా మంగళవారం ఈ విషయంలో ఓ అధికారిక ప్రకటన కూడా విడుదల చేశారు. జట్టు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా టెస్టు జట్టులో రెగ్యులర్ ఉండే ప్రతి ఆటగాడు దులీప్ ట్రోఫీకి అందుబాటులో ఉండాలని కోరారు. ఈ టోర్నీలో ఆడేందుకు ఆసక్తి చూపని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జైషా హెచ్చరించారు. రానున్న ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ నేపథ్యంలో జట్టును మరింత బలోపేతం చేసేందుకు ఇప్పటి నుంచి పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు జైషా వెల్లడించారు. స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, జస్‌ప్రీత్ బుమ్రాలకు ఈ విషయంలో మినహాయింపు ఇచ్చామన్నారు. ఈ ఆటగాళ్లు గాయల బారిన పడకుండా ఉండేదుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు జైషా పేర్కొన్నారు. కాగా, ఈ ముగ్గురు దులీప్ ట్రోఫీలో ఆడాలంటే బోర్డుకు ఎలాంటి అభ్యంతరం లేదని వివరించారు. ఆగస్టులో దులీప్ ట్రోఫీ టోర్నమెంట్‌కు తెరలేవనుంది. ఇలాంటి స్థితిలో బీసీసీఐ విడుదల చేసిన ప్రకటన క్రికెటర్లను ఆందోళనకు గురిచేస్తోంది. కొన్ని రోజుల క్రితం దేశవాళీ క్రికెట్ ఆడేందుకు ఇష్టపడని ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ తదితరులపై బీసీసీఐ వేటు వేసిన సంగతి తెలిసిందే. తాజాగా దులీప్ ట్రోఫీ ఆరంభానికి ముందు బీసీసీఐ స్పష్టమైన ఆదేశాల జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఐపీఎల్‌లో రాణించడం ద్వారా జాతీయ జట్టులో సులభంగా చోటు సంపాదించవచ్చని భావిస్తున్న క్రికెటర్లకు బీసీసీఐ తాజాగా తీసుకున్న నిర్ణయం ఒక హెచ్చరికలాంటిదేనని చెప్పాలి. ఐపీఎల్ ఆడాలంటే దేశవాళీ క్రికెట్‌లో ఆటను ప్రమాణికంగా తీసుకోవాలని బీసీసీఐఫ్రాంచైజీలను ఆదేశించే అవకాశాలున్నాయని కొన్ని రోజుల క్రితం మీడియాలో కథనాలు కూడా వచ్చాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ వంటి దేశాలు దేశవాళీ క్రికెట్‌కు ఎంతో ప్రాధాన్యత ఇస్తాయి. అయితే భారత్‌లో మాత్రం ఐపీఎల్ వచ్చి తర్వాత దేశవాళీ క్రికెట్ రోజురోజుకు తీసికట్టుగా తయారవుతోంది. ఐపీఎల్ ద్వారా స్టార్ క్రికెటర్లుగా ఎదిగిన వారు దీన్ని పట్టించుకోవడం లేదు. ఇషాన్ కిషన్ వంటి క్రికెటర్లు అయితే బోర్డు ఆదేశాలను సయితం పెడచివన పెడుతున్నారు. ఈ పరిస్థితుల్లో బీసీసీఐ కూడా కఠినమైన చర్యలు తీసుకోవాలనే లక్ష్యంతో పావులు కదుపుతోంది. ఇందులో భాగంగానే దేశవాళీ క్రికెట్‌లో ఆడాలని టెస్టు క్రికెటర్లకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది.

# అల్కరాజ్ ఘరూ..

## ప్రపంచ టెన్నిస్‌పై కార్లోస్ ముద్ర



**లండన్:** స్పెయిన్ యువ సంచలనం కార్లోస్ అల్కరాజ్ గార్ఫియా ప్రపంచ పురుషుల టెన్నిస్‌లో సరికొత్త సంచలనం ఎదుగుతున్నాడు. ఈ ఏడాది వరుసగా రెండు గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్‌లు నెగ్గి సత్తా చాటాడు. ఫ్రెంచ్ ఓపెన్‌తో పాటు ప్రతిష్ఠాత్మకమైన వింబుల్డన్ ఓపెన్‌ను కూడా అల్కరాజ్ తన ఖాతాలో వేసుకున్నాడు. కొంతకాలం వరకు ప్రపంచ టెన్నిస్‌లో ఎదురులేని శక్తిగా కొనసాగిన సెర్బియా యోధుడు నొవాక్ జకోవిచ్‌ను వెనక్కినెట్టి అల్కరాజ్ వరుసగా రెండు గ్రాండ్‌స్లామ్ ట్రోఫీలు గెలవడం విశేషం. ఒకప్పుడూ పురుషుల టెన్నిస్‌లో రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్), రఫెల్ నాదల్ (స్పెయిన్) హవా నడిచేది. అయితే వీరిద్దరికీ పోటీగా జకోవిచ్ దూసుకొచ్చాడు. ప్రపంచ టెన్నిస్‌లో వీరి ముగ్గురి మధ్య పోరు జరిగేది. ఏ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ జరిగినా వీరు ముగ్గురిలో ఎవరూ ఒకరూ టైటిల్ సాధించేవారు. మధ్యలో ఆండ్రీ ముర్రె వంటి ఒకరిద్దరూ కాస్త హవా నడిపించినా అది తాత్కాలికమే అయ్యింది. ఈ ముగ్గురిలో ఫెదరర్ ఇప్పటికే రిటైర్మెంట్ ప్రకటించాడు. రఫెల్ నాదల్ కెరీర్ కూడా చివరి దశకు చేరుకుంది. వరుస గాయాల నేపథ్యంలో అతను మళ్లీ రాకెట్ పడుతాడా లేదా అనేది సందేహంగా మారింది. మిగిలింది జకోవిచ్ ఒక్కడే. అయితే అతనికి కూడా వయసు పెరిగిపోతుంది. ఇలాంటి స్థితిలో యువ ఆటగాళ్ల పోటీనీ తట్టుకుని ముందుకు సాగడం జకోవిచ్‌కు కష్టంగా తయారైంది. ఈ ఏడాది జకోవిచ్ ఒక్క గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను కూడా గెలవలేక పోయాడు. ఆస్ట్రేలియా ఓపెన్‌ను ఇటలీ సంచలనం జన్నిక్ సిన్నర్ దక్కించుకున్నాడు. తాజాగా అల్కరాజ్ ఫ్రెంచ్, వింబుల్డన్ ఓపెన్ ట్రోఫీలను తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో జకోవిచ్‌కు వరుస నిరాశలు తప్పడం లేదు. ఇక సిన్నర్, అల్కరాజ్, రూనే, సిట్సిపాస్, జ్వరేవ్, రూడ్ వంటి యువ ఆటగాళ్లు ప్రస్తుతం దూకుడైన ఆటతో ప్రపంచ టెన్నిస్‌లో జోరును కొనసాగిస్తున్నారు. వీరి పోటీని తట్టుకుని ముందుకు సాగడం వెటరన్ ఆటగాడు జకోవిచ్‌కు చాలా కష్టమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం పురుషుల టెన్నిస్‌లో అల్కరాజ్ అందరికంటే మెరుగైన ఆటను కనబరుస్తున్నాడు. అతని ఆట తీరు సహచరుడు నాదల్‌ను తలపిస్తోంది. ఒకప్పుడూ ప్రపంచ టెన్నిస్‌లో నాదల్ హవా కొనసాగించాడు. ఫెదరర్ వంటి దిగ్గజాన్ని సయితం వెనక్కినెట్టి ముందుకు దూసుకుపోయాడు. ప్రస్తుతం అల్కరాజ్ కూడా నాదల్‌లాగే దూకుడైన ఆటతో పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాడు. గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో నాలుగు సార్లు ఫైనల్‌కు చేరగా అన్నింటిలోనూ విజేతగా నిలువడం గమనార్హం. దీన్ని బట్టి అతని ఆట స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. రానున్న రోజుల్లో పురుషుల టెన్నిస్‌లో అల్కరాజ్ జోరు కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది.

అతన్ని మరో స్పెయిన్‌బుల్ నాదల్‌గా విశ్లేషకులు పరిగణిస్తున్నారు. కెరీర్ ముగిసేలోగా అత్యధిక గ్రాండ్‌స్లామ్ ట్రోఫీలు సాధించిన ఆటగాడిగా నిలిచినా ఆశ్చర్యం లేదని వారు అభిప్రాయపడుతున్నారు. కాగా, ప్రపంచ టెన్నిస్‌లో జకోవిచ్ 24 సింగిల్స్ గ్రాండ్‌స్లామ్ టైటిల్స్‌తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. నాదల్ (22), ఫెదరర్ (20) గ్రాండ్‌స్లామ్ టైటిల్స్‌తో తర్వాతి స్థానాల్లో నిలిచారు.

## టీ20 జట్టుకి కెప్టెన్‌గా

# తెరపైకి సూర్యకుమార్?



**ముంబై:** కెప్టెన్ రోహిత్ శర్మ తన టీ20 కెరీర్ కు రిటైర్ మెంట్ ప్రకటించిన నేపథ్యంలో తదుపరి కెప్టెన్ ఎవరనే విషయంలో బీసీసీఐ రెండు రకాల ఆప్షన్స్‌తో ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఇంతకుముందు వరకూ హార్దిక్ పాండ్యా పేరు ప్రముఖంగా వినిపించే స్థానంలో ఇప్పుడు తాజాగా డాషింగ్ బ్యాట్స్ మెన్, స్కై మ్యాన్ గా పేరుపొందిన సూర్యకుమార్ యాదవ్ పేరు తెరపైకి వచ్చింది. ఈ విషయంలో బీసీసీఐ ఎలాంటి వ్యూహంతో వెళ్తుందో ఇంకా స్పష్టత లేకున్నా హార్దిక్ తరుచుగా గాయాలు, ఫిట్ నెస్ సమస్యలతో మ్యాచ్ లకు దూరమవుతున్నాడు. ఈ నేపథ్యంలో సూర్య పేరు బయటకు వచ్చింది. పాండ్యాను కెప్టెన్‌గా నియమించడంపై క్రికెట్ బోర్డు, సెలక్షన్ కమిటీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. టీ20 ప్రపంచకప్ లో ఈ ఆల్ రౌండర్ వైస్ కెప్టెన్ గా ఉన్నాడు. పాండ్యా నిస్సందేహంగా, టీమిండియా టాప్ సీమ్-బౌలింగ్ ఆల్-రౌండర్, ఇటీవలి ప్రపంచ కప్ లో పాండ్యా బంతితోనూ, బ్యాట్ తోనూ సత్తా చాటాడు. అయితే అతని ఎనిమిది సంవత్సరాల అంతర్జాతీయ కెరీర్ లో ఎన్నోసార్లు గాయాల కారణంగా మ్యాచ్ లకు దూరమయ్యాడు. వీటి కారణంగానే టెస్ట్ మ్యాచ్ లకు దూరంగా ఉండాలని పాండ్యా నిర్ణయించుకున్నాడు. జాతీయ జట్టు కెప్టెన్సీని సూర్యకుమార్ యాదవ్ అప్పగించడానికి బీసీసీఐలోని ఓ వర్గం సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# బద్ధ శత్రువును తీసుకుంటా.. కానీ ధోనీకి మాత్రం చోటు ఇవ్వను

## మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్



**ముంబై:** టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ మరోసారి తన అక్కసును వెళ్లగక్కాడు. వరల్డ్ లెజెండ్స్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ (డబ్ల్యూసీఎల్) 2024 టోర్నీ అనంతరం.. ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో యువరాజ్ సింగ్ ఆల్‌టైమ్ ఎలెవెన్‌ను ప్రకటించాడు. క్రికెట్ ప్రపంచంలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన 11 మంది ఆటగాళ్ల పేర్లను వెల్లడించాడు. అయితే ఈ జట్టులో భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీకి యువరాజ్ సింగ్ చోటివ్వలేదు. ప్రపంచంలోనే మూడు ఐసీసీ టైటిళ్లు గెలిచిన ఏకైక కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ. అలాంటి దిగ్గజ కెప్టెన్‌కు యువరాజ్ సింగ్ తన జట్టులో చోటివ్వకపోవడం అభిమానులను విస్మయపరిచింది. డబ్ల్యూసీఎల్ 2024 ఫైనల్లో పాకిస్థాన్ ఛాంపియన్స్‌ను యువరాజ్ సింగ్ సారథ్యంలోని ఇండియా ఛాంపియన్స్ ఓడించింది. ఈ విజయానంతరం ఈ టోర్నీ అధికారిక బ్రాడ్‌కాస్టర్.. ఆల్‌టైమ్ ఎలెవన్‌ను ప్రకటించాలని కోరింది. ఈ జట్టులో భారత్ నుంచి సచిన్ టెండూల్కర్‌తో పాటు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఎంపిక చేసిన యువరాజ్ సింగ్ .. ధోనీ పేరును విస్మరించాడు. అయితే ఉద్దేశపూర్వకంగానే ధోనీని యువరాజ్ సింగ్ తప్పించినట్లు అర్థమవుతోంది. ఈ జట్టులో వికెట్ కీపర్‌గా ఆస్ట్రేలియా దిగ్గజం ఆడమ్ గిల్‌క్రిస్ట్‌ను ఎంచుకున్నాడు. ఆడమ్ గిల్ క్రిస్ట్ ఓపెనర్‌గా ఆడేవాడు. కానీ యువీ తన జట్టులో ఓపెనర్లుగా సచిన్ టెండూల్కర్, రోహిత్ శర్మలను ఎంపిక చేశాడు. ధోనీకి చోటిచ్చే అవకాశం ఉన్నా యువరాజ్ సింగ్ ఉద్దేశపూర్వకంగానే తప్పించాడు. చివరకు తన శత్రువైన ఆండ్రూ ఫ్లింటాఫ్‌ను కూడా యువీ ఈ జట్టులోకి తీసుకున్నాడు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657